



- ఐదేళ్లలో రెట్టింపైన ఆస్తి పన్ను భారం
- జగన్ వచ్చాక బాదుడే బాదుడు
- గత ప్రభుత్వంతో పోలిస్తే రూ.39.85 కోట్ల బాదుడు
- తాజాగా మరో 15 శాతం పెంపు
- పెరిగిన భారం రూ.11.62 కోట్లు

- వైసీపీ ప్రభుత్వం తీరుపై మండిపడుతున్న జనాలు



పట్టణ ప్రజలపై పన్ను పోటు..!


కర్నూలు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి):

● కర్నూలు నగరంలో చిరుద్యోగి ఒకరు అశోక్ నగర్‌లో బ్యాంక్ రుణం తీసుకొని ఇల్లు కట్టుకున్నాడు. 2019లో కర్నూలు నగర పాలక సంస్థకు ఆస్తి పన్ను రూ.4,200 చెల్లించాడు. 2024-25 ఆస్తి పన్ను ఏకంగా రూ.15 వేలు చెల్లించాలని ఇచ్చిన డిమాండ్ నోటీసు చూసి కళ్లు బైర్లుకమ్మాయి. ఐదేళ్లలో 250 శాతం పెరిగిపోయింది.

● ఎమ్మిగనూరు పట్టణంలో శిల్పా నగర్ సమీపంలో ఓ ఉపాధ్యాయుడు బ్యాంకు రుణం తీసుకొని ఓ రకమైన ఇంటిని నిర్మించుకున్నాడు. టీడీపీ ప్రభుత్వం చివర్లో 2019లో రూ.1,950 పన్ను చెల్లించాడు. తాజాగా ఏకంగా రూ.3,450 చెల్లించాలని నోటీసు ఇచ్చారు. అదే కాలనీలో ఉంటున్న మరో ఉపాధ్యాయుడు రెండేళ్ల క్రితం కొత్తగా ఇల్లు కట్టుకున్నారు. గతేడాది రూ.8,500 ఇంటి పన్ను కడితే.. ఈ ఏడాది ఏకంగా రూ.6,500 పెంచి రూ.15 వేలు చెల్లించాలని డిమాండ్ నోటీస్ ఇచ్చారు.

● ఎన్నికల వేళ తప్పని పన్నుపోటు

ఎన్నికలు వస్తే ఓట్ల కోసం ప్రజలకు వరాలు కురిపిస్తారు. ఇందుకు విరుద్ధంగా పన్నులు భారం వేస్తున్నాడు సీఎం జగన్. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానం అమలులోకి తెచ్చారు. ఏటా 15 శాతం పెంచుతూ పన్ను రూపంలో బాదేస్తున్నారు. తాజాగా 15 శాతం పెంచిన పన్నుతో డిమాండ్ నోటీసులు ఇస్తుండడంతో బస్తీవాసులు ఇదెక్కడి చోద్యం మంటూ ఆందోళన చెందుతున్నారు. జగన్ వచ్చాక ఐదేళ్లలో ఆస్తి విలువను బట్టి 82 నుంచి 100 శాతానికి పెంచారని పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



పట్టణాల్లో నాడు- నేడు ఆస్తి పన్ను (బకాయి కాకుండా) (రూ.కోట్లల్లో)

మున్సిపాలిటీ	నివాసాలు	2019 (కరెంట్)	2024 డిమాండ్ (15 శాతం పెంపుతో)	భారం
కర్నూలు	1,13,332	37.51	66.09	28.58
ఆదోని	35,000	11	18.50	7.50
ఎమ్మిగనూరు	22,361	3.12	6.52	3.40
గూడూరు	5,182	0.61	0.97	0.37
మొత్తం	1,75,875	52.24	92.08	39.85



కర్నూలు నగరపాలక సంస్థ, ఆదోని, ఎమ్మిగనూరు, గూడూరు మున్సిపాలిటీల్లో ఆస్తి పన్ను చెల్లించే ఎవరిని కదిపినా కన్నీటి సుడులే. గత టీడీపీ ప్రభుత్వంలో ఆనాటి సీఎం చంద్రబాబు ఐదేళ్ల పాలనలో ఒక్క రూపాయి కూడా పన్ను పెంచలేదు. ఒక్క ఛాన్స్ అంటే మోసపోయి జగన్ సీఎంను చేస్తే పన్నుపోటుతో నడ్డి విరిచాడు. ఈ ఐదేళ్లలో మూడు దఫాలుగా ఆస్తి పన్ను పెంచి మోయలేని భారం మోపాడు. 250 శాతం వరకు పన్ను పెంచి మోయలేని భారం వేశారని చిరుద్యోగులు, వ్యాపారులు, సామాన్యులు వాపోతున్నారు. 2019 తరువాత ఐదేళ్ల జగన్ పాలనలో రూ.39.85 కోట్లు పట్టణవాసులకు పన్ను వాత పెట్టారు. తాజాగా 15 శాతం పెంచిన జగన్ ప్రభుత్వం మొత్తంమీద రూ.11.62 కోట్లు బాదేశారు.


ఐదేళ్లలో పట్టణ ప్రజలపై పన్ను భారం రూ.39.85 కోట్లు

జిల్లాలో కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో ఆస్తి చెల్లించే 1,13,332 నివాస గృహాలు, వాణిజ్య సముదాయాలు ఉన్నాయి. ఆదోని మున్సిపాలిటీ పట్టణంలో 35 వేలు, ఎమ్మిగనూరు పట్టణంలో 22,361, గూడూరు నగర పంచాయతీ పరిధిలో 5,182 ఆస్తి పన్ను చెల్లించే నిర్మాణాలు ఉన్నాయి. రాష్ట్ర విభజన తరువాత 2014లో టీడీపీ ప్రభుత్వం కొలువుదీరింది. నాటి సీఎం చంద్రబాబు ఐదేళ్లలో ఒక్కసారి కూడా ఆస్తి పన్ను చెల్లించలేదు. 2019 మే 30న సీఎం జగన్ సారథ్యంలోని వైసీపీ ప్రభుత్వం ఏర్పాటైంది. అధికారం చేపట్టిన నాటి నుంచే ఆదాయం వేటలో సామాన్యుల నడ్డి విరిచాడు సీఎం జగన్. విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ చార్జీలు.. చివరకు చెత్తపై కూడా పన్నులు విధించి పేదలను మరింత అథఃపాతాళానికి నెట్టేశారు. వీటికి తోడు నిత్యావసర సరకుల ధరలు చుక్కలను తాకుతున్నాయి. ఎరువులు, పురుగు మందులు, విత్తనాల ధరలు భారీగా పెంచడంతో వ్యవసాయం పెట్టుబడి ఐదేళ్లలో మూడురెట్లు పెరిగింది. అదే క్రమంలో పట్టణ ప్రజలపై ఆస్తి పన్ను రూపంలో బాదుడే బాదుడు వేస్తున్నారు. ఈ ఐదేళ్లలో మూడు దఫాలుగా ఆస్తి పన్ను రూపంలో బాదేశారు. ఎన్నికల వేళ ఎలాంటి పన్ను పోటు ఉండదని భావించిన నగర, పట్టణవాసులకు ఆస్తి పన్ను 15 శాతం పెంచేసి బాదుడులో తగ్గేదేలే అంటూ జగన్ తన మార్క్‌ను చాటుకున్నాడు. అధికారిక లెక్కల ప్రకారం 2019 నాటికి కర్నూలు కార్పొరేషన్, ఆదోని, ఎమ్మిగనూరు మున్సిపాలిటీలు సహా గూడూరు నగర పంచాయతీ పరిధిలో రూ.52.24 కోట్లు ఆస్తి పన్ను ఉండేది. సీఎం జగన్ వచ్చాక ఐదేళ్లలో పలు దఫాలు పన్ను పెంచడంతో రూ.92.08 కోట్లకు చేరింది. తాజాగా పెంచిన 15 శాతంతో కలిపితే పట్టణ ప్రజలపై రూ.39.85 కోట్లు అదనపు భారం తప్పలేదు. ప్రతి నెలా ఇంటికి వచ్చే చెత్త పన్ను ఇందుకు అదనం. ఈ తీరుగా పన్నుబాదేస్తుంటే సామాన్యులు విలవిలలాడుతున్నారు.



నవభారత నిర్మాత డా.బీఆర్ అంబేడ్కర్

కలెక్టర్ డా.జి.సృజన



డా.బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కలెక్టర్

కర్నూలు(కలెక్టరేట్), ఏప్రిల్ 14: నవభారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేడ్కర్ యావత్ ప్రపంచానికి ఆదర్శమని కలెక్టర్ డా.జి.సృజన అన్నారు. ఆదివారం భారతరత్న డా.బీఆర్ అంబేడ్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని నగరంలోని పాతబస్టాండులో ఆయన విగ్రహానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవభారత నిర్మాణంలో డా.బీఆర్ అంబేడ్కర్ పోషించిన పాత్ర విశేషమైనదన్నారు. ప్రపంచానికి ఆదర్శనీయమైన రాజ్యాంగాన్ని రచించిన ఆయన అపార మేధావి, విద్యావంతులని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేడ్కర్ త్యాగానికి, కృషికి, మొండి పట్టుదలకు, నిజాయితీకి నిబద్ధతకు చిత్తశుద్ధికి, క్రమశిక్షణకు, అకుంఠిత దీక్షాదక్షతకు నిదర్శనమన్నారు. దేశంలో నేడు అన్ని వ్యవస్థలు, క్రమ పద్ధతిలో నడుస్తున్నాయంటే దానికి డా.బీఆర్ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగమే కారణమని తెలిపారు. భారతదేశాన్ని ప్రపంచానికి చాటిన అతి కొద్దిమందిలో అంబేడ్కర్ ఒకరని తెలిపారు. ఐక్యరాజ్యసమితితో పాటు 132 దేశాల్లో అంబేడ్కర్ జయంతిని జరుపుకుంటున్నారని, దీన్ని బట్టి ఆయన గొప్పతనాన్ని తెలుసుకోవచ్చన్నారు. అంబేడ్కర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ భారతీయతను చాటాలని కోరారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జేడీ రంగలక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

నాడు కోడి కత్తి.. నేడు గులకరాయి డ్రామా

● ఇదే జగన్నాటకం 2.0 వర్షన్: బీటీ నాయుడు



సమావేశంలో మాట్లాడుతున్న బీటీ నాయుడు

కర్నూలు(అర్బన్), ఏప్రిల్ 14: ఐదేళ్ల క్రితం ఎన్నికల్లో కోడి కత్తి నాటకమాడి సీఎం పదవిలో కూర్చున్న జగన్మోహన్‌రెడ్డి విజయవాడలో మళ్లీ గులకరాయి దాడి డ్రామాతో 2.0 వర్షన్‌తో నాటకాలు మొదలు పెట్టాడని ఎమ్మెల్సీ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీటీ నాయుడు అన్నారు. ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి పీఠం కోసం గతంలో తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణిస్తే.. శవాన్ని పక్కన పెట్టుకుని ఎమ్మెల్యేల చేత సంతకాలు సేకరించిన విషయాన్ని గుర్తు చేశారు. జగన్ తన మొదటి వర్షన్ నాటకంలో ప్రజా సంకల్ప యాత్ర చేస్తున్న సందర్భంగా 2018 అక్టోబరు 16న విశాఖ ఎయిర్ పోర్టులో కోడి కత్తి డ్రామా ఆడారని, ప్రస్తుతం 2.0 వర్షన్‌కు తెరలేపారని విమర్శించారు. విజయవాడలోని అజిత్ సింగ్ నగర్‌లో గులకరాయి దాడి నాటకాన్ని ప్రదర్శించారని ఎద్దేవా చేశారు. ఇదంతా తాడేపల్లి ప్యాలెస్ స్క్రిప్ట్ ప్రకారం జరిగిందని యువత్ రాష్ట్ర ప్రజలందరికి అర్థమైపోయిందన్నారు. సంఘటన జరిగి వెంటనే వైసీపీ నాయకులు చంద్రబాబు ప్రమేయం ఉందని ప్రస్తావించడం అన్యాయమని అన్నారు. ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించలేదంటే ఇందులో ఉన్న మతలబు ఏమిటని ప్రశ్నించారు. టీడీపీ, జనసేన, బీజేపీలకు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ సమావేశంలో కోడుమూరు ఇన్‌చార్జి ఆకెపోగు ప్రభాకర్, ముంతాజ్, డీ. జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

టార్గెట్‌కు మించి సెస్సు వసూళ్లు

● లక్ష్యం రూ.30.85 కోట్లు ● వసూళ్లు 32.75 కోట్లు



కర్నూలు మార్కెట్ కమిటీ కార్యాలయం

కర్నూలు(అగ్రికల్చర్), ఏప్రిల్ 14: ఓ వైపు తీవ్ర వర్షాభావ పరిస్థితులు.. ఇంకో వైపు తెగుళ్ల ఉధృతితో పంట ఉత్పత్తుల దిగుబడి పూర్తిగా తగ్గినా ఉమ్మడి కర్నూలు జిల్లాలో మార్కెటింగ్ శాఖ ఆయా మార్కెట్ కమిటీల నుంచి పకడ్బందీ కార్యాచరణతో సెస్సును వసూళ్లు చేయగలిగింది. ఇప్పటి దాకా సెస్సు చెల్లించకుండా జేబులు నింపుకున్న వ్యాపారులకు మార్కెటింగ్ శాఖ అక్రమాలకు ముకుతాడు వేయగలిగింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఏడు మార్కెట్ కమిటీల నుంచి రూ.3085 కోట్ల సెస్సును వ్యాపారుల నుంచి వసూలు చేయాలని మార్కెటింగ్ శాఖ కమిషనర్ లక్ష్యాన్ని నిర్దేశించగా.. ఆయా మార్కెట్ కమిటీల నుంచి మార్చి నెలాఖరుకు రూ.32.75 కోట్ల సెస్సును వసూలు చేశామని మార్కెటింగ్ శాఖ ఏడీఎం నారాయణమూర్తి తెలిపారు. కర్నూలు మార్కెట్ కమిటీ నుంచి రూ.6.15 కోట్లు వసూలు చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించగా రూ.7.57 కోట్ల సెస్సును వసూలు చేయగలిగారు. ఈసారి మహా చెక్ అమలుతో వ్యాపారుల అక్రమాలకు ముకుతాడు వేశామని, అందువల్లనే పూర్తి స్థాయిలో వసూళ్లు రాబట్టగలిగారు. ఆదోని మార్కెట్ కమిటీ నుంచి రూ.16.10 కోట్లు వసూలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించగా రూ.14.16 కోట్ల సెస్సును రాబట్టారు. దాదాపు రూ.2 కోట్ల సెస్సు తక్కువగా వచ్చిందని, పత్తి దిగుబడి భారీగా తగ్గడం వల్లే ఈ లోటు వచ్చినట్టు తెలుస్తోంది. అదేవిధంగా ఎమ్మిగనూరు మార్కెట్ కమిటీ నుంచి రూ.4.50 కోట్లు లక్ష్యం కాగా.. రూ.6.10 కోట్లు రాబట్టగలిగామని తెలిపారు. ఆలూరు నుంచి రూ.1.05 కోట్ల సెస్సు వసూలుకు రూ.1.20 కోట్లు వసూలు చేశారు. పత్తికొండ మార్కెట్ కమిటీ నుంచి రూ.75 లక్షలు సెస్సు వసూలు చేయాల్సి ఉండగా రూ.75.92 లక్షలు వసూలు చేశారు. కోడుమూరు మార్కెట్ కమిటీ నుంచి రూ.1.50 కోట్లు రాబట్టాల్సి ఉండగా రూ.1.47 కోట్లు వసూలు చేశామని, అదేవిధంగా మంత్రాలయం నుంచి రూ.80 లక్షలు వసూలు చేయాల్సి ఉండగా.. రూ.1.46 కోట్లు వసూలు చేశామని ఏడీఎం తెలిపారు. కర్నూలు జిల్లాలోని ఏడు మార్కెట్ కమిటీలలో ఒక్క ఆదోని మార్కెట్ కమిటీ తప్ప.. అన్ని మార్కెట్ కమిటీల నుంచి లక్ష్యాన్ని మించి సెస్సు వసూలు చేశామని, ఇందుకు కారణం ఆయా మార్కెట్ కమిటీల సెక్రటరీలు, సూపర్‌వైజర్లు, సిబ్బంది పూర్తి స్థాయిలో పని చేయడం వల్లే సెస్సు వసూళ్లు బాగా చేయగలిగామని ఆయన స్పష్టం చేశారు. నంద్యాల జిల్లాలో రూ.25.50 కోట్లు సెస్సును రాబట్టాలని లక్ష్యం కాగా, రూ.22.11 కోట్లు వసూలు చేశామని, ఆ జిల్లా మార్కెటింగ్ శాఖ ఏడీఎం రహిమాన్ తెలిపారు. వర్షాభావ పరిస్థితులు, తెగుళ్ల కారణంగానే దిగుబడులు తగ్గాయని, అందువల్లనే సెస్సు వసూళ్లు రూ.3కోట్ల దాకా తక్కువగా వచ్చిందన్నారు.

అధికారుల స్వార్థం

- ఆర్వో కార్యాలయం మార్పునకు యత్నాలు
- గుడూరు నుంచి కర్నూలుకు తరలించే యోచన!
- సౌకర్యాలు లేవంటూ కలెక్టర్‌కు నివేదిక
- అభ్యంతరం తెలుపుతున్న రాజకీయ నాయకులు



కోడుమూరులోని కోట్ల సర్కిల్



గూడూరు తహసీల్దార్ కార్యాలయం

కోడుమూరు, ఏప్రిల్ 14: కోడుమూరు నియోజకవర్గం హెడ్ క్వాటర్ గూడూరులో ఉన్న రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని కర్నూలుకు తరలించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్టు తెలిసింది. ప్రస్తుతం జరిగే అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ గూడూరు పట్టణంలో కాకుండా కర్నూలు ఆర్డీవో కార్యాలయంలో చేపట్టనున్నారని సమాచారం. ఎన్నికల అధికారులు గూడూరుకు ప్రయాణం చేయలేక తహసీల్దార్ కార్యాలయంలో సౌకర్యాలు లేవంటూ కలెక్టర్‌కు నివేదిక ఇచ్చినట్లు తెలిసింది. ఇప్పటికే రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని కర్నూలు ఆర్డీవో కార్యాలయాన్ని బదలాయించి అక్కడి నుంచే విధులు నిర్వహిస్తున్నారు. అయితే కోడుమూరు నియోజకవర్గం అభ్యర్థుల నామినేషన్లను ఆర్డీవో కార్యాలయంలో స్వీకరించేలా చర్యలు తీసుకునేలా పావులు కదుపుతున్నట్టు తెలిసింది. ఈ మేరకు కలెక్టర్ ఆదేశాల కోసం రిటర్నింగ్ అధికారి ఎదురు చూస్తున్నట్లు తెలిసింది.

1962లో ఏర్పడిన కోడుమూరు నియోజకవర్గం

కోడుమూరు నియోజకవర్గం 1962లో ఏర్పడింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు కోడుమూరు నియోజకవర్గం ఎస్సీలకు రిజర్వ్ చేశారు. 1962లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు తొలి దళిత ముఖ్యమంత్రిగా పని చేసిన దామోదరం సంజీవయ్య పోటీ చేసి గెలుపొందారు. అంతేగాకుండా మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్వగ్రామం లద్దగిరి కూడా కోడుమూరు మండలంలో ఉంది. ఇప్పటి వరకు 13 సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఇది వరకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ 9 సార్లు, వైసీపీ రెండు సార్లు, టీడీపీ ఒకసారి, స్వతంత్ర అభ్యర్థి ఒకసారి గెలుపొందారు.

నాటి నుంచి 2019 వరకు గూడూరులోనే నామినేషన్లు

కోడుమూరు నియోజకవర్గం అభ్యర్థులు ఇప్పటి వరకు గూడూరు తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించారు. 2019 సంవత్సరం వరకు ఇలాగే కొనసాగింది. అయితే అధికారుల స్వార్థ ప్రయోజనాల కోసం ఆర్వో ఆఫీసును కర్నూలుకు తరలించాలని ప్రయత్నిస్తున్నారు. దీంతో ఎన్నికల వివరాలు తీసుకోవాలంటే కోడుమూరు, గూడూరు, సి.బెళగల్ రాజకీయ నాయకులు కర్నూలు వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడనున్నాయి.

అధికారులంతా కర్నూలులోనే నివాసం

గూడూరులోని రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని కర్నూలుకు తరలించడం వెనక అధికారుల స్వార్థం ఉందని ఓటర్లు, రాజకీయ నాయకులు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. గూడూరు, కోడుమూరు, సి.బెళగల్ మండల కేంద్రంలో పని చేసే ఎన్నికల అధికారులంతా కర్నూలులో నివాసం ఉంటున్నారు. కర్నూలు కేంద్రంలో ఆర్వో కార్యాలయం ఉంటే తమకు ప్రయాణం కష్టం తప్పిపోతుందని, ఎలక్షన్ డ్యూటీ కర్నూలులోనే చేసుకోవచ్చని అధికారులు కుట్ర పన్నుతున్నారని రాజకీయ విశ్లేషకులు ఆరోపిస్తున్నారు.

గూడూరులో నామినేషన్ల ప్రక్రియ కొనసాగించాలి



గతం జరిగిన విధంగా నామినేషన్ల స్వీకరణ గూడూరులోనే జరగాలి. తహసీల్దార్ కార్యాలయంలో వసతి లేకపోతే మరో ప్రభుత్వ కార్యాలయంలో ఆర్వో ఆఫీసు ఏర్పాటు చేసుకొని నామినేషన్లను స్వీకరించాలి. నామినేషన్ల ప్రక్రియ గూడూరులో జరిగితే వ్యాపార సంస్థలు లాభపడతాయి. కాబట్టి జిల్లా కలెక్టర్ స్పందించి గూడూరులో నామినేషన్లు స్వీకరించే విధంగా ఆమోదించాలి.

-గజేంద్ర గోపాల్‌నాయుడు, టీడీపీ గూడూరు పట్టణ అధ్యక్షులు.

గూడూరులో వసతి లేక పోతే కోడుమూరులో నిర్వహించాలి



కోడుమూరు నియోజకవర్గంకు సెంటర్ పాయింట్ గూడూరు. అందరికి అనుకూలంగా ఉంటుందని నాడు హెడ్ క్వాటర్ గూడూరును చేశారు. గూడూరులో సౌకర్యాలు లేవంటే కోడుమూరు నియోజకవర్గ కేంద్రంలో నామినేషన్లు స్వీకరించాలి. ప్రభుత్వ ఆర్వో ఆఫీసు కొనసాగించడానికి కోడుమూరులో ప్రభుత్వ భవనాలు పుష్కలంగా ఉన్నాయి. గూడూరులో కాకుండా కర్నూలులో నామినేషన్లు స్వీకరిస్తామని ఎలక్షన్ అధికారులు అనడం సబబుకాదు.

-కేశ రాంబాబు, మాజీ సర్పంచు, కోడుమూరు.

నేడు, రేపు బాలకృష్ణ పర్యటన



కర్నూలు(అర్బన్), ఏప్రిల్ 14: తెలుగు దేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఈనెల 15, 16 తేదీల్లో జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బీటీ నాయుడు తెలిపారు. ఆదివారం జిల్లా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయనున్న తెలుగు దేశం, జనసేన, బీజేపీ అభ్యర్థులు విజయాన్ని ఆకాంక్షిస్తూ కర్నూలు, ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లో ప్రచారం చేస్తారని చెప్పారు. 15న కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని కిమ్స్ హాస్పిటల్ ఆటో స్టాండ్ (జోహరాపురం)నుంచి ర్యాలీ ప్రారంభమవుతుందని, అక్కడి నుంచి జమ్మిచెట్టు, పూలబజారు, వన్‌టౌన్, పెద్దమార్కెట్ మీదుగా కర్నూలు కొండారెడ్డి బురుజు దగ్గరకు చేరుకుని అక్కడ ప్రజనుద్దేశించి ప్రసగింస్తారని చెప్పారు. రాత్రికి కర్నూల్లోనే బస చేస్తారని పేర్కొన్నారు. 16న ఉదయం ఎమ్మిగనూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సాయంత్రం 4 గంటలకు, మంత్రాలయం నియోజకర్గంలోని కోసిగిలో సాయంత్రం 6 గంటలకు ప్రచార కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.

నందికొట్కూరు: హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సోమవారం నందికొట్కూరు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు కర్నూలు జిల్లా పర్యటనను ముగించుకుని సాయంత్రం 4 గంటలకు నందికొట్కూరుకు చేరుకుంటారు. అక్కడ టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరి, నందికొట్కూరు ఎమ్మెల్యే అభ్యర్థి జయసూర్య, బీజేపీ, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జిలు బాలకృష్ణకు ఘనస్వాగతం పలుకుతారు. నందికొట్కూరు కొత్తబస్టాండ్ నుంచి పటేల్ సెంటర్ వరకు రోడ్డు షో నిర్వహిస్తారు. అక్కడ ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారు. అనంతరం కర్నూలుకు బయలుదేరతారు.

సానుభూతి కోసమే సీఎం డ్రామాలు

టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్



మాట్లాడుతున్న నంద్యాల టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్

ఓర్వకల్లు, ఏప్రిల్ 14: ప్రజల నుంచి సానుభూతి పొందడం కోసమే సీఎం జగన్ మళ్లీ డ్రామాలు ఆడుతున్నాడని నంద్యాల టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ అన్నారు. ఆదివారం మండలంలోని హుశేనాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం జగన్‌పై జరిగిన రాళ్ల దాడి డ్రామా అని విమర్శించారు. బస్సు యాత్రలో జగన్ పర్యటనలో కరెంటు పోవడం, చీకటిలోనే రోడ్‌షో నిర్వహించడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. సీఎం సభకు భద్రత, పోలీసు బలగాలు ఉన్నా రాళ్ల దాడి ఎలా జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. జగన్ డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మహబూబ్ బాషా, కాపు సంఘం నాయకులు కేవీ మధు, నాయకులు బజారు,వలి, వేణు, పాల్గొన్నారు.

ఇప్పటి వరకు 13 వేల దరఖాస్తులు

- నేటితో ముగియనున్న పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తుల ప్రక్రియ
- 85 సంవత్సరాలు పూర్తయిన వారికి, దివ్యాంగులకు ఏప్రిల్ 22 వరకు అవకాశం
- ఫెసిలిటేషన్ సెంటర్లలో వచ్చే నెల 5 నుంచి 8 వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

కర్నూలు(కలెక్టరేట్), ఏప్రిల్ 14: జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న 33 విభాగాలకు చెందిన ఉద్యోగులు, పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్నారు. జిల్లాలో 13 వేలు దరఖాస్తులు రాగా, ఇతర జిల్లాల వారు సుమారుగా వెయ్యి మంది దరఖాస్తు చేసుకున్నట్టు సమాచారం. నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి లేదా తహసీల్దార్ అధికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకోవడానికి సోమవారంతో గడువు ముగియనుంది. 85 సంవత్సరాలు పైబడిన వారికి, దివ్యాంగులకు ఈ నెల 22వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. జిల్లాలోని కర్నూలు నియోజకవర్గంలో అత్యధికంగా 3వేలు, అత్యల్పంగా మంత్రాలయం 1000, కోడుమూరు ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆలూరు, ఆదోని పాణ్యం నియోజకవర్గాలకు సంబంధించి దాదాపు 1500 మంది పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్నారని ప్రాథమిక సమాచారం. పార్లమెంటుకు ఒక అబ్జర్వర్, కర్నూలు, కోడుమూరు మంత్రాలయం, ఎమ్మిగనూరు, నియోజకవర్గాలకు ఒక జనరల్ అబ్జర్వర్, ఆలూరు, ఆదోని, పత్తికొండ నియోజకవర్గాలకు ఒక జనరల్ అబ్జర్వర్, కర్నూలు, నంద్యాల ఉమ్మడి జిల్లాకు పోలీసు డిపార్టుమెంట్‌కు సంబంధించి ఒక అబ్జర్వర్ రానున్నారు. నియోజకవర్గంలోని క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలు, మౌలిక సదుపాయాలను తనిఖీ చేయనున్నారు.

అత్యవసర పోలీస్ సేవలకు ఫోన్ చేయండి: ఎస్పీ

నంద్యాల క్రైం, ఏప్రిల్ 14: నంద్యాల జిల్లాలో అత్యవసర పోలీస్ సేవల కోసం ప్రజలు 08514-225097కు కాల్ చేయాలని ఎస్పీ కె.రఘువీర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో సూచించారు. ఎక్కడైనా అల్లర్లు, గొడవలు, శాంతిభద్రతలకు విఘాతం కలిగినా లేక ప్రజలు ఎవరైనా ప్రమాదంలో ఉన్నా వెంటనే ఈ నెంబర్‌కు ఫోన్ చేస్తే సత్వర పోలీస్ సేవలు అందుతాయని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా పోలీసులు 24గంటలు అప్రమత్తంగా ఉంటారని, పై నెంబర్‌కు ఫోన్ చేసి సహాయం కోరవచ్చని సూచించారు. అలాగే జిల్లాలో ఎక్కడైనా మట్కా, జూదం, క్రికెట్ బెట్టింగ్ ఇతర నేరాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అలా సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు.

మల్లన్న సన్నిధిలో సీఎంవో ప్రిన్సిపల్ సెక్రటరీ



ఆలయ ప్రాంగణంలో ప్రిన్సిపల్ సెక్రటరీ ముత్యాల రాజు

శ్రీశైలం, ఏప్రిల్ 14: శ్రీశైల మల్లికార్జున స్వామి, భ్రమరాంబ అమ్మవార్లను ఆదివారం ఏపీ సీఎంవో ప్రిన్సిపల్ సెక్రటరీ ముత్యాల రాజు దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామికి అభిషేకం నిర్వహించుకుని అనంతరం భ్రమరాంబికాదేవిని దర్శించుకున్నారు. దర్శనానంతరం అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో ప్రిన్సి పల్ సెక్రటరీకి వేదపండితులు వేదాశీర్వచం పలికి తీర్థప్రసాదాలను అంద జేశారు. అనంతరం అధికారులు స్వామి శేషవస్త్రం, ప్రసాదాలను అందజేసి సత్కరించారు.

'ఊరిమర్లు' కథా సంపుటికి ఉత్తమ పురస్కారం

కర్నూలు(కల్చరల్), ఏప్రిల్ 14: కర్నూలుకు చెందిన కథా రచయిత మారుతి పౌరోహితం రాసిన 'ఊరిమర్లు' కథా సంపుటికి 'సడ్లపల్లె ఉత్తమ కథా పురస్కారం-2024' లభించింది. హిందూపురంలోని తపన సాహితీ వేదిక ఉత్తమ సాహిత్యాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో 2022-23లో ముద్రితమైన కథా సంపుటాలను ఆహ్వానించింది. ఐదు రాష్ట్రాల నుంచి 60 పుస్తకాలు పోటీ పడగా, వాటిలో మారుతి రాసిన ఊరిమర్లు సడ్లపల్లె ఉత్తమ కథా పురస్కారానికి ఎంపికైంది. ఈ పురస్కారం కింద రచయితకు రూ.10వేలు నగదు అందజేస్తున్నామని తపన సాహిత్య వేదిక అధ్యక్షుడు సడ్లపల్లె చిదంబరరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా తిక్కారెడ్డి

- ప్రధాన కార్యదర్శిగా ఆకెపోగు ప్రభాకర్
- రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మీనాక్షినాయుడు
- పార్లమెంట్ ఎన్నికల పరిశీలకుడిగా బీటీ నాయుడు
- జిల్లాలో ముఖ్య నాయకులకు కీలక బాధ్యతలు
- ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రక్షాళన

కర్నూలు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల మహా సంగ్రామానికి మిగిలిన సమయం 28 రోజులే. నాలుగు రోజుల్లో కీలకమైన నామినేషన్ల పర్వం మొదలు కానుంది. జిల్లాలో కర్నూలు పార్లమెంట్ సహా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో విజయమే లక్ష్యంగా టీడీపీ అధినేత చంద్రబాబు పావులు కదుపుతున్నారు. టీడీపీ టికెట్ ఆశించి నిరుత్సాహంతో ఉన్న వారితోపాటు సీనియర్ నాయకుల సేవలు ఉపయోగించుకొని కర్నూలు కొండారెడ్డి బురుజుపై పసుపు జెండా ఎగురవేసేందుకు వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగానే పార్టీ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు పలువురికి కీలక బాధ్యతలు అప్పగించారు. మంత్రాలయం టికెట్ ఆశించిన పి.తిక్కారెడ్డికి టీడీపీ కర్నూలు పార్లమెంట్ (జిల్లా) అధ్యక్ష పదవి ఇచ్చారు. కోడుమూరు టికెట్ ఆశించిన ఆ నియోజకవర్గం ఇన్‌చార్జి ఆకెపోగు ప్రభాకర్‌కు ప్రధాన కార్యదర్శి, ఆదోని టికెట్ ఆశించిన సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కె.మీనాక్షినాయుడుకు రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి ఇచ్చారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బీటీ నాయుడుకు కర్నూలు పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులుగా బాధ్యతలు అప్పగించారు. వీరితో పాటు పలువురు ముఖ్యమైన నాయకుల సేవలను పార్టీకి ఉపయోగించుకునేలా జిల్లా, రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించారు.



తిక్కారెడ్డి



ఆకెపోగు ప్రభాకర్



మీనాక్షినాయుడు

బుజ్జగించి పార్టీ సేవల్లోకి..

ఈ ఎన్నికల్లో టీడీపీ టికెట్‌పై పూర్తిగా ఆశలు పెట్టుకున్న పలువురు నాయకులకు రాజకీయ, సామాజిక సమీకరణలు, పొత్తుల వల్ల టికెట్ దక్కలేదు. దీంతో నాయకులు, వారి అనుచరులు అసంతృప్తితో రగిలి పోయారు. ఇందులో భాగంగానే ఆదోని టికెట్ ఆశించిన ఆదోని మాజీ ఎమ్మెల్యే కె.మీనాక్షినాయుడుకు నిరాశే మిగిలింది. పొత్తులో భాగంగా ఆ స్థానాన్ని బీజేపీకి కేటాయించారు. ఈ మేరకు అసంతృప్తితో ఆయనకు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి ఇచ్చారు. మంత్రాలయం నుంచి రెండు పర్యాయాలు పోటీ చేసిన టీడీపీ ఇన్‌చార్జి పి.తిక్కారెడ్డి తనకు టికెట్ ఖాయమని భావించారు. అయితే.. సామాజిక సమీకరణల్లో భాగంగా ఆ నియోజకవర్గంలో అధికంగా ఉన్న వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన మాధవరం నల్లగౌని రాఘవేంద్రరెడ్డికి టికెట్ ఇచ్చారు. దీంతో తిక్కారెడ్డి, ఆయన వర్గీయులు తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగేందుకు సైతం వెనుకాడలేదు. ఈ క్రమంలోనే జిల్లా టీడీపీ అధ్యక్ష బాధ్యతలు తిక్కారెడ్డికి అప్పగించారు. ప్రస్తుతం ఆ పదవిలో ఉన్న ఎమ్మెల్సీ బీటీ నాయుడును కర్నూలు పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులుగా నియమించారు. కోడుమూరు (ఎస్సీ) నియోజకవర్గం టికెట్ ఆశించి భంగపడిన నియోజకవర్గం ఇన్‌చార్జి ఆకెపోగు ప్రభాకర్‌తో యువనేత నారా లోకేశ్ ఇటీవల బుజ్జగించారు. ఆయనకు టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పదవి ఇచ్చారు.

ఎన్నికల పరిశీలకులుగా..

బీటీ నాయుడును కర్నూలు పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులుగా నియమించారు. వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరిన కర్నూలు ఎంపీ డాక్టర్ ఎస్.సంజీవ కుమార్ ఈ ఎన్నికల్లో ఎంపీ టికెట్ ఆశించారు. కురవ సామాజికవర్గానికి చెందిన నాయకుడికి ఇవ్వాలని ముందు పార్టీ నిర్ణయించింది. దీంతో ఎంపీ డాక్టర్ సంజీవకుమార్‌ను ఎమ్మిగనూరు, కోడుమూరు నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకులుగా బాధ్యతలు అప్పగించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లుకు ఆలూరు, పత్తికొండ నియోజవర్గాల ఎన్నికల బాధ్యతలు అప్పగించారు.

మరికొందరికి..

మాచాని సోమనాథ్‌కు టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కొంగతి లక్ష్మీనారాయణకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలు అప్పగించారు. ఫుడ్ కార్పొరేషన్ మాజీ సభ్యురాలు గుడిసె కృష్ణమ్మకు రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి, బస్తిపాపురానికి చెందిన ఏసీ శ్రీకాంత్‌రెడ్డికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ముస్లిం మైనార్టీ నాయకుడు ఉమ్మి సలీంకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలు ఇచ్చారు. ఆలూరు టికెట్ ఆశించిన వైకుంఠం జ్యోతి భర్త, నియోజకవర్గం మాజీ ఇన్‌చార్జి వైకుంఠం శివప్రసాద్‌కు, పత్తికొండ నియోజకవర్గ సీనియర్ నాయకుడు, శాలివాహన కార్పొరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్రకు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి వంటి కీలక బాధ్యతలు చంద్రబాబు అప్పగించారు. ఆలూరు టికెట్ ఆశించి వైసీపీచేరిన భంగపడిన కప్పట్రాళ్ల బొజ్జమ్మకు రాష్ట్ర పార్టీ కార్యదర్శి పదవి ఇచ్చారు. కర్నూలు నగరానికి చెందిన వేముల సుమన్ చౌదరికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇచ్చారు.



బొజ్జమ్మ



కొంగతి లక్ష్మీనారాయణ



మాచాని సోమనాథ్

చంద్రబాబు నమ్మకాన్ని నిలబెడతా

అధినేత చంద్రబాబు, యువనేత నారా లోకేశ్ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా. గురుతర బాధ్యతగా స్వీకరించి ఎన్నికల్లో ఎంపీ సహా ఏడుగు నియోజకవర్గ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తా. పార్టీలో కష్ట పడి పని చేసే వారికి సముచిత స్థానం కల్పిస్తాం.

- తిక్కారెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు

ఆడపిల్లలకు నిర్మల స్ఫూర్తి

కర్నూలు(కలెక్టరేట్), ఏప్రిల్ 14: ఆడపిల్లలకు నిర్మల స్ఫూర్తి అని కలెక్టర్ డా.జి.సృజన అన్నారు. ఇంటర్ బైపీసీ మొదటి సంవత్సరం వార్షిక పరీక్షలో 421/440 మార్కులు సాధించిన ఆ విద్యార్థినిని కలెక్టర్ తన క్యాంపు కార్యాలయానికి పిలిపించుకుని అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆడపిల్లలకు నిర్మల రోల్ మోడల్ అని ప్రశంసించారు. ఎన్ని ప్రతిఘటనలు ఎదురైనప్పటికీ ఉక్కు హృదయంతో, దృఢ సంకల్పంతో చదువుకోవాలన్న తన కోరికను నెరవేర్చుకుని ఉన్నత ఆశయంతో ముందుకు వెళుతోందని కొనియాడారు. విద్యతోనే సాధికారత లభించగలదని, ఆడపిల్లలు చదువుకుని సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. బేటి బచావో.. బేటి పడావో కింద నిర్మలకు ఇన్సెంటివ్ ఇవ్వాలని ఇన్‌చార్జి ఐసీడీఎస్ పీడీ అధికారిని ఆదేశించారు. సమస్యల వల్ల మధ్యలో చదువు ఆపేసిన వారు ఎవరైనా ఉంటే స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించి అలాంటి వారిని ఈ సంవత్సరం కేజీబీవీలలో అడ్మిషన్ చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ విద్యార్థి నిర్మలను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థిని నిర్మల మాట్లాడుతూ పదో తరగతిలో 537 మార్కులు సాధించానని, తల్లిదండ్రులే ఆర్థిక సమస్యల వల్ల పై చదువులు వద్దని పెళ్లి చేయాలని నిర్ణయించుకున్నారని తెలిపింది. కలెక్టర్ స్పందించి కేజీబీవీలో తనను అడ్మిషన్ చేయించారని తెలిపారు. కలెక్టర్ చేసిన మేలు మర్చిపోలేనని చెప్పింది. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్, సర్వశిక్ష అభియాన్ ఏపీసీ విజయ జ్యోతి, ఇన్‌చార్జి ఐసీడీఎస్ పీడీ వెంకట లక్ష్మమ్మ, గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ సునీత, కేజీబీవీ ప్రిన్సిపాల్ శరన్ స్మైలి, ఆదోని ఎంఈవో-2 శ్రీనివాసులు, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పేద విద్యార్థినిని అభినందించిన కలెక్టర్



విద్యార్థిని నిర్మలను అభినందిస్తున్న కలెక్టర్

టీడీపీలోనే కురువలు, వాల్మీకులకు ప్రాధాన్యం

కర్నూలు(అర్బన్), ఏప్రిల్ 14: కురువలు, వాల్మీకులకు టీడీపీలో ప్రాధాన్యమని టీడీపీ ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు అన్నారు. ఆదివారం నగరంలోని తనీష్ ఫంక్షన్ హాలులో కర్నూలు నియోజకవర్గం కురువల ఆత్మీయ సమావేశంలో బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే అభ్యర్థి టీజీ భరత్, జనసేన నాయకులు, కురువ సంఘం నాయకులతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ కురువల పోరాట ఫలితంగానే తనకు ఎంపీ టికెట్ వచ్చిందన్నారు. జిల్లాలో 40 ఏళ్లుగా కురువలకు ఎప్పుడూ ఏ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేగా టికెట్ ఇవ్వలేదని, మొదటి సారిగా టీడీపీ కురువలకు టిక్కెట్ కేటాయించిందన్నారు. ఏకతాటిపైకి వచ్చి టీడీపీని గెలిపించాలని కోరారు. ఎంపీగా గెలిపిస్తే కురువలను చైతన్య పరిచే దిశగా మారుస్తానన్నారు. కురువ సంఘం నాయకులు ప్రతి ఒక్కరూ కలిసి తెలుగుదేశం పార్టీకి ఓటు వేసేలా చైతన్యం తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు అర్షద్, పవన్‌కుమార్, కార్పొరేటర్ కురువ పరమేష్, ఎల్లప్ప రాజు, ఆనంద్, ఉమామహేశ్వరి, శ్రీలీల, గురువులమ్మ, ఆర్టీసీ నారాయణ, తౌడు శ్రీను, మదాసీ సుంకన్న, మద్దిలేటి , బత్తిన కిరణ్, మహనంది, తిరుమలేష్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

కర్నూలు టీడీపీ ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు



టీజీ భరత్, బస్తిపాటిని లను సన్మానిస్తున్న కురువ సంఘం నాయకులు

కోడుమూరులో కొనసాగుతున్న వలసల పర్వం

కర్నూలు(రూరల్), ఏప్రిల్14: కోడుమూరు నియోజకవర్గంలో టీడీపీలోకి వలసల పర్వం కొనసాగుతోంది. ప్రతి రోజూ వివిధ గ్రామాల నుంచి వైసీపీ శ్రేణులు ఆ పార్టీని వీడుతున్నాయి. కర్నూలు రూరల్, కోడుమూరు, గూడూరు, సీ బెలగల్ మండలాల్లో టీడీపీకి మరింత ఆదరణ పెరుగుతోంది. తాజాగా ఆదివారం కర్నూలు రూరల్ మండలం పూడూరు గ్రామానికి చెందిన కాశీ, మాజీ సర్పంచు మల్లికార్జున ఆధ్వర్యంలో దాదాపు 50 కుటుంబాలు టీడీపీ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి సమక్షంలో టీడీపీలోకి చేరాయి. వారికి ఆయన టీడీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీలో చేరిన వారిలో లక్ష్మయ్య, రాము, పరమేష్, భాస్కర్, నేతాజీ, రవి, భాస్కర్, శేఖర్, సర్వేశ్వరాజు, సురేష్, మద్దిలేటి, రామకృష్ణ, శ్రీరామ్, దేవనాయుడు మరికొంత మంది ఉన్నారు.

టీడీపీలో చేరిన నాలుగు గ్రామాల వైసీపీ శ్రేణులు



విష్ణువర్ధన్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిన పూడూరు వైసీపీ నాయకులు

- గూడూరు పట్టణానికి చెందిన కిందిగేరి చెందిన 40కుటుంబాలు వైసీపీని వీడాయి. స్థానిక టీడీపీ నాయకులు రామాంజనేయులు, గజేంద్రగోపాల్‌నాయుడు షాషా, వెంకటేష్, ఆధ్వర్యంలో కర్నూలులో టీడీపీ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వారకి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీలో చేరిన వారిలో రామకృష్ణ, వెంకి, మధు, సూరి, రంగస్వామి, ఉదయ్, వినయ్, జయరాం, శ్రీనివాసులు, భరత్, రఫీక్, ప్రహ్లద, శివ మరికొంతమంది ఉన్నారు.
- కర్నూలు రూరల్ మండలం ఉల్చాల గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు రాఘవేంద్ర ఆధ్వర్యంలో పలువురు వైసీపీ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. టీడీపీలో చేరిన వారిలో గొల్లగోపాల్, ప్రతాప్‌రెడ్డి, హరికృష్ణ, గొల్ల మధు, నరేష్, గిడ్డయ్య, దేవేందర్, వెంకటేష్, సురేష్, శివ, రవి, శివ మరికొందరు ఉన్నారు.
- కర్నూలు రూరల్ మండలం దిన్నెదేవరపాడు పరిధిలో ఉన్న వెంకన్నబావి నుంచి రాముడు ఆధ్వర్యంలో 50 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. పార్టీలో చేరిన వారిలో కళ్యాణ్, శంకర్, అరుణ్, ఏసన్న, ఉపేంద్ర, సునీల్, వెంకటేష్, కృష్ణ, ఈశ్వరయ్య, ఆదాం, పవన్, నూకరాజు, మురళి, ప్రతాప్, లక్ష్మన్న, ఉన్నారు.
- కోడమూరు మండలం ప్యాలకుర్తి గ్రామానికి చెందిన యూసూఫ్, అలీమ్ ఆధ్వర్యంలో మైనార్టీ కుటుంబాలు వైసీపీని వీడి కర్నూలులో విష్ణువర్ధన్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరాయి. వారికి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీలో చేరిన వారిలో అలీమ్‌బాషా, సుభాన్, షేక్షావలి, సలీం, ఖలీల్, రఫీ, మద్దిలేటి, ఇస్మాయిల్, మన్సూర్, మహబూబ్, అన్వర్, యూసూఫ్ తదితరులు ఉన్నారు.

17లోపు మరమ్మతు పనులను పూర్తి చేయండి: కలెక్టర్

కర్నూలు(కలెక్టరేట్), ఏప్రిల్ 14: రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో చేయాల్సిన మరమ్మతు పనులను ఈనెల 17వ తేదీలోపు పూర్తి చేయాలని కలెక్టర్ జి.సృజన ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలోని గదులను, మీటింగ్ హాల్‌లో జరుగుతున్న మరమ్మతు పను లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు ఎన్నికల పరిశీలకులు రానున్నారని, రెండు వీఐపీ రూములు, నాలుగు గదులు సిద్ధం చేయాలన్నారు. పరిసరాల్లో ఎటువంటి చెత్తాచెదారం ఉండకుండా వాటిని తొలగించాలన్నారు. కలెక్టర్ వెంట డీఆర్వో మధుసూదన్‌రావు, ఆర్అండ్‌బీ ఎస్ఈ నాగరాజు, ఈఈ సురేష్, డీఈ రవిచంద్ర పాల్గొన్నారు.

పాముకాటుకు డ్రైవర్ మృతి

కేసు నమోదు

మంత్రాలయం, ఏప్రిల్ 14: మండలంలోని మాధవరం సమీపంలో మారుతి ఇస్పాత్ లిమిటెడ్ (స్టీల్ ఫ్యాక్టరీలో) డ్రైవర్‌గా పని చేస్తున్న బందెనవాజ్ పాముకాటుకు గురై మృతి చెందాడు. ఈ ఘటన శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. మాధవరం ఎస్ఐ కృష్ణమూర్తి, బందెనవాజ్ బంధువులు తెలిపిన వివరాల మేరకు.. రాయచూరు జిల్లా ఇడపునూరు గ్రామానికి చెందిన బందెనవాజ్ మాధవరం స్టీల్ ఫ్యాక్టరీలో రెండేళ్లుగా డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. శనివారం ఫ్యాక్టరీలో ఉన్న సిబ్బందిని వాహనంలో ఎక్కించుకుని రైల్వేస్టేషన్‌లో దించి తిరిగి ఫ్యాక్టరీకి చేరుకున్నాడు. వాహనాన్ని పార్కింగ్ చేసి మూత్రవిసర్జనకు పక్కనే ఉన్న చెత్త సమీపంలోకి వెళ్లగా అక్కడే ఉన్న పాము బందెనవాజ్‌ను కాటేసింది. గమనించిన నవాజ్ సెక్యూరిటీకి సమాచారం ఇచ్చాడు. ఫ్యాక్టరీ యాజమాన్యం హుటాహుటిన బందెనవాజ్‌ను అంబులెన్సులో ఎమ్మిగనూరు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి చేరుకునేలోపు విషప్రభావం ఎక్కువ కావడంతో మృతి చెందాడు. మృతునికి భార్య నసీమా, ఒక కొడుకు, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. మాధవరం ఎస్ఐ క్రిష్ణమూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గుండెపోటుతో యువ రైతు మృతి

కోసిగి, ఏప్రిల్ 14: మండల పరిధిలోని చిన్నభూంపల్లి గ్రామానికి చెందిన యువరైతు గట్టుమీద రామకృష్ణ (28) ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు. కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. రామకృష్ణకు రెండు ఎకరాల పొలం ఉంది. వ్యవసాయం చేస్తూ మిగతా సమయాల్లో డ్రైవర్‌గా వెళ్లేవాడు. ఈ నేపథ్యంలో ఎండుమిర్చిని గుంటూరుకు తీసుకెళ్లేందుకు బొలేరో వాహనానికి డ్రైవర్‌గా వెళ్లాడు. ఎమ్మిగనూరులో భోజనానికి వెళ్తున్న సమయంలో చాతిలో నొప్పి రావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. వెంటనే ఆసుపత్రికి తరలించగా.. మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతునికి భార్య రాణి, ఒక కుమారుడు ఉన్నారు. ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

అంబేడ్కర్‌కు ఘన నివాళి





పాతబస్టాండ్ కూడలిలో మాట్లాడుతున్న టీజీ భరత్, అంబేడ్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న గౌరు వెంకటరెడ్డి

కర్నూలు(అర్బన్), ఏప్రిల్ 14: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని జిల్లా టీడీపీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ బీటీ నాయుడు అన్నారు. ఆదివారం జిల్లా టీడీపీ కార్యాలయంలో అంబేడ్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కోడుమూరు టీడీపీ ఇన్‌చార్జి ఆకెపోగు ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శులు నంద్యాల నాగేంద్ర, పోతురాజు రవికుమార్, పార్లమెంట్ పార్టీ అనుబంధ కమిటీ అధ్యక్షుడు డీ.జేమ్స్, సత్రం రామక్రిష్ణుడు, షేక్ ముంతాజ్, పి.హనుమంతరావు చౌదరి, కుంపటి క్రిష్ణ పాల్గొన్నారు.

● **కాంగ్రెస్ కార్యాలయంలో..** జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కే.బాబురావు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అంతకముందు పాత బస్టాండ్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం జిల్లా కార్యా లయంలో కార్యకర్తలు సమావేశం జరిగింది. కార్యక్రమంలో కోడుమూరు కాంగ్రెస్ అభ్యర్థి పరిగెల మురళీకృష్ణ, మాజీ మంత్రి మూలింటి మారెప్ప, డీసీసీ ఉపాధ్యక్షుడు బీ.బతుకన్న, అనంతరత్నం మాదిగ, లాజరస్, ప్రమీల, వెంకట సుజాత, సత్యనారాయణగుప్త పాల్గొన్నారు.

● **ఆర్‌యూలో..** రాయలసీమ యూనివర్సిటీలో అంబేడ్కర్ విగ్రహానికి రెక్టార్ ప్రొఫెసర్ ఎన్‌టీకే నాయక్ పూలమాలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి.నాగరాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.

● **ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాలలో..** కర్నూలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబేడ్కర్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ ఇందిరా శాంతి నివాళి అర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జే.హేమంత్, అధ్యాపకులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అంబేడ్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదు: టీజీ భరత్

రాష్ట్రంలో అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం అమలు కావడంలేదని కర్నూలు టీడీపీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. పాతబస్టాండ్ సర్కిల్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీ అభ్యర్థి బస్తాపాటి నాగరాజుతో టీజీ భరత్ కలిసి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షులు నాగరాజు యాదవ్, జనసేన ఇన్‌చార్జి హర్షద్, దళిత జేఏసీ చైర్మన్ బోల్లెద్దుల రామక్రిష్ణ, దళిత సంఘాల నాయకులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

కల్లూరు: నందికొట్కూర్ టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి ఆదివారం తన స్వగృహంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా గౌరు వెంకటరెడ్డి మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజలకు రాజ్యాంగంలో సముచిత స్థానం కల్పించిన మహనీయుడు అంబేడ్కర్ అని కొనియాడారు. కర్నూలు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పెరుగు పురుషోత్తంరెడ్డి, నన్నూరు విశ్వేశ్వరరెడ్డి, పాలకొలను సుధాకర్‌రెడ్డి, ఎన్వీ.రామకృష్ణ, ప్రభాకర్ యాదవ్, బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, శ్రీరాములు అయ్యస్వామి పాల్గొన్నారు.

విద్యుత్ భవన్‌లో: విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏపీఎస్‌పీడీసీఎల్ కర్నూలు ఉమ్మడి జిల్లా ఆపరేషన్ సర్కిల్ ఎస్ఈ ఎం.ఉమాపతి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ట్రాన్స్‌కో ఎస్ఈ.బాబు రాజేంద్రబాబు, రాష్ట్ర అధ్యక్షులు ఎం.శివకుమార్, బెళగల్ హుశేని, ఎస్ఏఓ రాఘవులు, ఈఈలు రాజేష్, ఓబులేసు, డీఈఈలు విజయభాస్కర్, సుబ్బన్న పాల్గొన్నారు.

కర్నూలు(హాస్పిటల్): జిల్లా వైద్యఆరోగ్య శాఖ కార్యాలయ ఆవరణంలో అంబేడ్కర్ విగ్రహానికి డీఎంహెచ్‌వో డా.వై.ప్రవీణ్ కుమార్, అడిషినల్ డీఎంహెచ్‌వో డా.భాస్కర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏవో కే.అరుణ, డీఎస్‌వో నాగప్రసాద్, డెమో ప్రమీలాదేవి, ఎస్‌వో హేమసుందరం, డీపీవో విజయరాజు, డిప్యూటీ డెమో చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

కర్నూలు(లీగల్): స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయంలో అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి బీఎస్ రవికాంత్ ప్రసాద్ ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధాన కార్యదర్శి బీఎస్ రవికాంత్ ప్రసాద్, సీనియర్ న్యాయవాదులు పి.నాగభూషణం నాయుడు, కె.ఓంకార్, ఏ.మాధన్న, ఎస్.రంగరవి, బి.చంద్రుడు, ఆర్.ఆనందరావు, ఎన్.సుబ్బయ్య, మహిళా ప్రతినిధి జి.సుమనారాణి పాల్గొన్నారు.

కర్నూలు(న్యూసిటీ): అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని జిల్లా పరిషత్ సీఈఓ చాంబర్‌లో సీఈఓ జి.నాసరరెడ్డి, పరిపాలన అధికారి సరస్వతమ్మలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్ర మంలో మహ్మద్‌హక్, ఉమాదేవి, సుమయ, రమణారెడ్డి, రఫి, వినీత, క్రిష్ణా రావు పాల్గొన్నారు.

● నగర పాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ భార్గవతేజ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ పీవీ రామలింగేశ్వర్, ఇన్‌చార్జి డీసీపీ సంధ్య, రెవెన్యూ ఆఫీసర్ జునైద్, మేనేజర్ చిన్నరాముడు, టీపీఆర్ఓ వెంకటలక్ష్మి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మన్సూర్ పాల్గొన్నారు.

● డీహెచ్‌పీఎస్ అధ్వర్యంలో సీఆర్ భవన్‌లో సమితి జిల్లా అధ్యక్షుడు మహేష్ అధ్యక్షతన అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు రామాంజనేయులు, నగర కార్యదర్శి పి.రామక్రిష్ణారెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వి.నాగ రాజు, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బీసన్న పాల్గొన్నారు.

● కులవివక్ష పోరాట సమితి అధ్వర్యంలో నగరంలోని 23వ వార్డు శ్రీరామ్‌నగర్, జొహరాపురం, ముజఫర్‌నగర్‌లలో అంబేడ్కర్ ఘనంగా నిర్వహించారు. జొహరాపురంలో ఎద్దుల బండిపై అంబేడ్కర్ చిత్రపటంతో చైతన్య ర్యాలీ నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పీఎస్.రాధాక్రిష్ణ, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎండీ ఆనంద్‌బాబు, రాజశేఖర్, రామాంజనేయులు పాల్గొన్నారు.

● ఐద్వా ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కే.అరుణమ్మ, ఎన్.అలివేలమ్మలు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు సుజాత, పర్వీన్ పాల్గొన్నారు.

● జనసేన ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ చింతాసురేష్‌బాబు పాత కల్లూరు కూడలిలలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. నాయకులు మంజునాథ్, సుధాకర్, బజారి, సురేష్, షబ్బీర్, సతీష్ పాల్గొన్నారు.

● ప్రజాపరిరక్షణ సమితి అధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షుడు కే.బలరాం అధ్యక్షతన అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో పద్మానం దయోగి, డేవిడ్, శివచ కల్లూరు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

● సీపీఎం ఆధ్వర్యంలో పాతబస్టాండు కూడలి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దే శాయ్, జిల్లా కార్యదర్శివర్గసభ్యుడు పీఎస్ రాధాక్రిష్ణ పాల్గొన్నారు.

ఓర్వకల్లు: భారత రాజ్యాంగ రూపకర్త అంబేడ్కర్ అని నంద్యాల టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ అన్నారు. ఆదివారం మండలంలోని హుశేనాపురం ఎస్సీ కాలనీలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఓర్వకల్లులో టీడీపీ మండల కన్వీనర్ గోవిందరెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు మోహన్ రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, రామకోటేశ్వరరావు, శ్రీరాములు, భాస్కర్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, పార్థసారధిరెడ్డి, హరి, చిన్న, అల్లబాబు, సుధాకర్, కేవీ మధు, నాగరాజు, రాముడు, విక్రమ్, బజారు పాల్గొన్నారు.

కర్నూలు(కల్చరల్): కర్నూలు పాతబస్టాండులోని అంబేడ్కర్ విగ్రహానికి వీహెచ్‌పీ నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోరంట్ల రమణ, మాళిగి భానుప్రకాశ్, బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ టి.ప్రతాపరెడ్డి, సహ కార్యదర్శులు ఈపూరి నాగరాజు, గోవిందరాజులు, గిరిబాబు, నాయకులు శేషాచలపతి, ఉపాధ్యక్షుడు సల్కాపురం బాబూరావు, వేముల గోపిశెట్టి, బజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

● అంబేడ్కర్ స్ఫూర్తిని భావితరాలకు అందించాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళా ఐక్యవేదిక నగర అధ్యక్షురాలు మీసాల సుమలత అన్నారు. ఆదివారం రాత్రి నగరంలోని 48వ వార్డు రోజా వీధిలో, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 133వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటం ముందు క్యాండిల్స్ వెలిగించి నివాళులు అర్పించారు. మీసాల మద్దిలేటి, నాగప్ప, పార్వతి, రాములమ్మ, తరణి, విశ్వరామ్ పాల్గొన్నారు.

కర్నూలు(ఎడ్యుకేషన్): పాతబస్టాం డులోని అంబేడ్కర్ విగ్రహానికి పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణారెడ్డి, రామక్రిష్ణలు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

● పాతబస్టాండులోని అంబేడ్కర్ విగ్రహానికి ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యద ర్శులు గోకారి, టీకే జనార్దన్, రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మ న్నలు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

● పాతబస్టాండులోని అంబేడ్కర్ విగ్రహానికి బీజేపీ నాయకులు అసెంబ్లీ కన్వీనర్ సూర్యప్రకాష్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు పూలమా లలు వేసి నివాళి అర్పించారు.

● బీక్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో అంబేడ్కర్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ ఎస్.నాగస్వామి నాయక్, అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

● రాజ్‌విహార్‌లోని అంబేడ్కర్ భవనంలోని అంబేడ్కర్ విగ్రహానికి డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిమ్మప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం ఏసేపు, సుబహాన్, కామేశ్వరరావు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

● జిల్లామైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి డా.సునీల్ కన్నా నివాళి అర్పించారు.

కోడుమూరు: స్థానిక పంచాయతీ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు సర్పంచు భాగ్యరత్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూల వేసి నివాళ్లు అర్పించారు. అలాగే టీడీపీ మాల మహానాడు, ఎమ్మార్పీఎస్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఆంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి అజయ్‌భాస్కర్, మునిస్వామి, బాలక్రిష్ణ, నాగేష్, గోపాల్‌నాయుడు, బాలరాముడు, రాముడు పాల్గొన్నారు.

కోడుమూరు(రూరల్): మండలంలోని ప్యాలకుర్తిలో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆటో స్టాండ్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి గ్రామప్రజలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజ్యాంగం అందించి దేశానికి దిశానిర్దేశం చూపిన గొప్ప మేధావి అని అంబేడ్కర్ సేవలను కొనియాడారు. అంబేడ్కర్ ఆశయ సాధనకు పాటుపడతామని నినదించారు. కార్యక్రమంలో ప్రదీప్, మురళి, సుంకన్న, సునీల్, భాస్కర్, ఖలీల్, తులసీరెడ్డి, క్రిష్ణారెడ్డి, రాజు, బాలముని, గిరి తదితరులు పాల్గొన్నారు.

గూడూరు: గూడూరులో అంబేడ్కర్ విగ్రహానికి కోడుమూరు టీడీపీ అభ్యర్థి బొగ్గుల దస్తగిరి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్ కురుకుంద రామాంజనేయులు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు గజేంద్ర గోపాల్ నాయుడు, పార్టీ అధికార ప్రతినిధి దండు సుందరరాజు, నాయకులు జె సురేష్, రేమట వెంకటేష్, పౌలు, సృజన్, కౌన్సిలర్లు బుడ్డంగలి, కోడుమూరు షాషావలి, నాగప్ప యాదవ్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

సి.బెళగల్: మండలంలోని పోలకల్లు, సి.బెళగల్, కొండాపురం, బురాన్ దొడ్డి గ్రామాలలో అంబేడ్కర్ జయంతిని పురస్కరించరించుకుని ఎంఆర్‌పీఎస్ నాయ కులు, టీడీపీ నాయకులు అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పోలకల్లు సర్పంచ్ మాదక్క, టీడీపీ మాజీ మండల కన్వీనర్ తిమ్మప్ప, అమర్, శేషు, యేసన్న పాల్గొన్నారు.



కర్నూలులో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న టీడీపీ నాయకులు



నన్నూరులో నివాళి అర్పిస్తున్న మల్లెల రాజశేఖర్



గూడూరులో నివాళి అర్పిస్తున్న బొగ్గుల దస్తగిరి



ఆర్‌యూలో..



జిల్లా పరిషత్ కార్యాలయంలో..



కోడుమూరులో..



ప్యాలకుర్తిలో..



బీ క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో..



వృద్ధులకు కరపత్రాలు అందజేస్తున్న టీజీ భరత్

ఐదేళ్ల పాలనతో ప్రజలు విసుగు చెందారు

కర్నూలు టీడీపీ అభ్యర్థి టీజీ భరత్

కర్నూలు(అర్బన్), ఏప్రిల్ 14: ఈ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ప్రజలు విసుగు చెందిపోయారని కర్నూలు నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. ఆదివారం నగరంలోని 45వ వార్డులో అశోక్‌నగర్, అజ్మద్దీన్ నగర్‌లో టీజీ భరత్ భోరోసా యాత్ర కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలిసి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలు చెప్పిన అన్ని సమస్యలను విని తమ ప్రభుత్వం రాగానే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్తు బాగుండాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మాణిక్యమ్మ, సుంద రాజు, రవికుమార్, జనసేన పార్టీ ఉమ్మెన్ ఎంపవర్మెంట్ చైర్మన్ రేఖ, రాయలసీమ ఎన్నికల కన్వీనర్ పవన్, టీడీపీ నాయకులు లక్ష్మన్న, నాగరాజు, జయన్న, షాషావలీ, బూత్ ఇన్‌చార్జిలు, జనసేన కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ ఇస్మాయిల్‌కు నివాళి అర్పిస్తున్న టీజీ భరత్, బస్తిపాటి నాగరాజు

● టీడీపీలో చేరిన పలు కుటుంబాలు

45వ వార్డుకు చెందిన పలువురు వైసీపీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరి వారిలో జయన్న, రామకృష్ణ, నారాయణ, వెంకటేష్, రాముడు, రమేష్, ఓంకార్, తదితరులు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీనీ గెలిపించేందుకు కష్టపడతామని చెప్పారు. కర్నూల్లో టీజీ భరత్ గెలిస్తే తమ భవిష్యత్ బాగుంటుందన్న నమ్మకం తమకుందన్నారు. అందుకే తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నామని తెలిపారు. ప్రజలందరిలో చైతన్యం తీసుకువచ్చేందుకు కష్టపడతామని వారు హామీ ఇచ్చారు.

డాక్టర్ ఇస్మాయిల్‌కు నివాళి

డాక్టర్ ఇస్మాయిల్ వర్ధంతి సందర్భంగా ఆదివారం కర్నూలు టీడీపీ అభ్యర్థి టీజీ భరత్ సమాధి వద్ద ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు, టీడీపీ, జనసేన నాయకులతో కలిసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ టీజీ కుటుంబం మేలు కోరే వ్యక్తి డాక్టర్ ఇస్మాయిల్ అని అన్నారు. తమ కుటుంబానికి ఇస్మాయిల్‌తో ఎంతో అనుబంధం ఉందన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జహంగీర్ బాషా, ఆర్గనైజింగ్ సెక్రటరీ మన్సూర్ ఆలీఖాన్, జనసేన ఇన్‌చార్జి హర్షద్, టీడీపీ నాయకులు అబ్దుల్ రజాక్, జుబేర్ అలీఖాన్, న్యాయవాదులు మహబూబ్ బాషా, షంషుద్దీన్, బషీర్ అహ్మద్, సద్దాం పాల్గొన్నారు.

'లౌకిక రాజ్యాంగ పరిరక్షణకు పోరాడాలి'

కర్నూలు(న్యూసిటీ), ఏప్రిల్ 14: ప్రతి ఒక్కరూ లౌకిక రాజ్యాంగ పరిరక్షణకు పోరాడాలని మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్ పిలుపునిచ్చారు. ఆదివారం కార్మిక కర్షక భవన్ ఆవరణలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నూతన కార్యాలయాలను గఫూర్‌తో కలిసి సెయింట్ జోసఫ్ విద్యా సంస్థల అధినేత శౌరిల్‌రెడ్డి, రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి.పుల్లయ్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా గఫూర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకను టెక్నాలజీని పెంచడానికి సెమినార్లు, సదస్సులు నిర్వహించాలని సూచించారు. అనంతరం టౌన్‌మోడల్ జూనియర్ కళాశాలలో బైపీసీలో ప్రతిభకనబర్చిన రేణు విజయని అతిథులు సన్మా నించారు. ఎస్ఎఫ్ఐ, రాష్ట్ర అధ్యక్షుడు కే ప్రసన్న, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న, సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రంగప్ప, రాఘవేంద్ర, అబ్దుల్లా పాల్గొన్నారు.

రెండు టిప్పర్లు సీజ్

కర్నూలు(అర్బన్), ఏప్రిల్ 14: అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న రెండు టిప్పర్లు సీజ్ చేసినట్లు గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్ తెలిపారు. ఆదివారం గూడూరు పంచాయతీ పరిధిలో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరుపుతున్నట్లు గుర్తించి రెండు టిప్పర్లు సీజ్ చేసి కోడుమూరు ఫైర్ స్టేషన్‌లో ఉంచామని తెలిపారు. ఈ తనిఖీల్లో రాయల్టీ ఇన్‌స్పెక్టర్ నవీన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎదురూరులో రెండు గడ్డివాములు దగ్ధం

కర్నూలు(రూరల్), ఏప్రిల్ 14: కర్నూలు రూరల్ మండలం ఎదురూరు గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకుడు డి.విష్ణువర్ధన్‌రెడ్డికి చెందిన రెండు గడ్డివాములు దగ్ధమయ్యాయి. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు గ్రామంలో విష్ణుకు ఇంటి సమీపంలో ఉన్న కళ్లందొడ్డిలో ఆదివారం సాయంత్రం అకస్మాత్తుగా రెండు గడ్డివాములకు మంటలు చెలరేగాయి. గమనించిన స్థానికులు మంటలు ఆర్పివేసేందుకు ప్రయత్నం చేశారు. మంటలు అదుపులోకి రాకపోవడంతో అగ్నిమాపక శాఖకు సమాచారమిచ్చారు. కర్నూలు నుంచి వెళ్లిన అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆరివేసింది. అప్పటికే గడ్డివాము పూర్తిగా కాలిబూడిదైంది. విషయం తెలుసుకున్న విష్ణువర్ధన్‌రెడ్డి హుటాహుటిన ఎదురూరుకు వెళ్లి అగ్ని ప్రమాదానికి గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కాగా గడ్డివాములు దగ్ధంపై గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ఉత్సవమూర్తులకు సంప్రోక్షణ

కర్నూలు(కల్చరల్), ఏప్రిల్ 14: నగరంలోని హరిశ్చంద్ర శరీన్‌నగర్‌లోని సద్గురు త్యాగరాజ సీతారామాలయంలో ఉత్సవమూర్తులకు సంప్రోక్షణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. నగరానికి చెందిన డి.లక్ష్మణకుమార్, కల్పన రూ.లక్ష దాతృత్వంతో ఆలయానికి చేయించి ఇచ్చిన శ్రీసీతారామచంద్ర, లక్ష్మణ, ఆంజనేయ స్వాముల పంచలోహ విగ్రహాలను వేద పండితుడు కడప ఉత్తరాది మఠాధికారి డాక్టర్ పండిత మాళిగి విద్యానిధి ఆచార్య ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకుడు మాళిగి భానుప్రకాశ్, ఉపార్చకుడు ఇవటూరి శివకుమార్‌లు సహ రుత్వికరణంతో, 108 కలశాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదిపోగు తిరుపాలు, సుబ్బయ్య, జంపాల రమేష్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అలరించిన సాహితీ స్రవంతి 'జన కవనం'

కర్నూలు(కల్చరల్), ఏప్రిల్ 14: అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆదివారం రాత్రి నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో, సాహితీ స్రవంతి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జన కవనం (కవితాగానం) ఆకట్టుకుంది. సంస్థ రాష్ట్ర కార్యదర్శి జంధ్యాల రఘుబాబు మాట్లాడుతూ దేశంలో అనిశ్చితి, అసహనాలు కొనసాగుతున్నదని, రాజ్యాంగం పట్ల గౌరవం లేకుండా, రాజ్యాంగాన్నే మార్చాలని చూస్తున్నారని అన్నారు. ప్రజల్లో దీని వల్ల అభద్రత భావం మొద లైందని అన్నారు. జిల్లా గౌరవాధ్యక్షుడు ఎంపీ బసవరాజు మాట్లాడారు. అనంతరం జరిగిన జన కవనంలో కవులు జహీర్ అహ్మద్, తలారి శివాంజినేయులు, డి. పార్వతయ్య, డాక్టర్ వి.పోతన్న, మండ్ల శేఖర్, హసీనా, నిసార్ అహ్మద్ తమ కవితలు వినిపించారు.

జార్జిరెడ్డికి నివాళి

కర్నూలు(ఎడ్యుకేషన్), ఏప్రిల్ 14: మతోన్మాద వ్యతిరేక పోరాటమే జార్జిరెడ్డికి నిజమైన నివాళి అని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే భాస్కర్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పట్టణంలోని కార్యాలయంలో జార్జిరెడ్డి వర్ధంతి సభను నిర్వహించారు. జార్జిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళి అర్పించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ, దామోదర్, సురేష్ నాయక్, రాజు, తేజ, మధు, పాల్గొన్నారు.

మహనీయుడు అంబేడ్కర్



మాట్లాడుతున్న వేగా ఫౌండేషన్ అధ్యక్షుడు బోరెల్లి వెంకటరాముడు

కర్నూలు(కల్చరల్), ఏప్రిల్ 14: రాజ్యాంగ రచన ద్వారా సమాజంలో అన్ని వర్గాలకు ఓటు హక్కును కల్పించిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని కర్నూలు వేగా ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బోరెల్లి వెంకటరాముడు అన్నారు. ఆదివారం అంబేడ్కర్ జయంతిని నగరంలోని సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా బోరెల్లి వెంకటరాముడు మాట్లాడుతూ భారత దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని ప్రసాదించిన మేధావి అంబేడ్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో వేగా ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు బండి నాగరాజు, సభ్యులు శివ, మోహన్, పి.నాగరాజు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.10 లక్షల విరాళం

కల్లూరు, ఏప్రిల్ 14: కల్లూరులో వెలసిన చౌడేశ్వరిదేవి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి రూ.10లక్షల విరాళం అందిందని ఆలయ చైర్మన్ పోలిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం తొగట వీరక్షత్రీయ సేవా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు పోలిశెట్టి నాగలక్ష్మయ్య, వరలక్ష్మీ దంపతులు రూ.10 లక్షల చెక్కును ఆలయ ధర్మకర్తల బృందానికి అందజేశారు. దాతలను ఆలయ ధర్మకర్తలు సత్కరించారు. కార్యక్రమంలో పి.రాజ్‌కుమార్, పి.సతీష్, ఎస్. శ్రీనివాసులు, పి.రాము, పి.ప్రసాద్, శ్రీచౌడేశ్వరి భజన బృందం సభ్యులు దండెం వెంకటేశ్వర్లు, వరప్రసాదరావు, రంగం శివరామకృష్ణయ్య, అక్కెం ఈశ్వరయ్య, మాదం గంగాధర్, విశ్వనాథ్, మురళి, బాల కృష్ణ, చౌడయ్య, రమణ, మాదం రామచంద్రుడు పాల్గొన్నారు.

వేసవి శిక్షణా శిబిరం ప్రారంభం

కర్నూలు(స్పోర్ట్స్), ఏప్రిల్ 14: స్థానిక పెద్దమార్కెట్ సమీపంలో లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మండపంలో కరాటే శిక్షకుడు వెంకటేశ్ ఆధ్వర్యంలో ఆదివారం వేసవి శిక్షణ శిబిరాన్ని గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డా.శంకర్‌శర్మ హాజరై ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు.

'యాత్రా రచనల ద్వారా కొత్త విషయాలు తెలుసుకోవచ్చు'

కర్నూలు(కల్చరల్), ఏప్రిల్ 14: యాత్రా రచనల ద్వారా కొత్త విషయాలు తెలుసుకునే అవకాశం ఉందని విశ్రాంత చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు నరాల చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని టీజీవీ కళాక్షేత్రం సాహిత్య వేదికపై రచయిత వివేక్ రాసిన 'లంకమల దారుల్లో' పుస్తకావిష్కరణ సభ నిర్వహించారు. కవి కెంగార మోహన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పుస్తకాన్ని కథా రచయిత మారుతీ పురోహితం ఆవిష్కరించారు. రచయిత వివేక్ మాట్లాడుతూ మూడేళ్ల శ్రమకు నిదర్శనంగా ఈపుస్తకం రాశానని అన్నారు. నాగారెడ్డి సుబ్బారెడ్డి, నవలా రచ యిత కాశీపురం ప్రభాకరరెడ్డి, రచయిత్రి ఎన్ నాగమణి పాల్గొన్నారు.

వైసీపీలో పాలనలో అభివృద్ధి శూన్యం

సి.బెళగల్, ఏప్రిల్ 14: వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం అని కోడుమూరు టీడీపీ అభ్యర్థి బొగ్గుల దస్తగిరి సతిమణి సుధారాణి అన్నారు. ఆదివారం మండలంలోని ఈర్లదిన్నె గ్రామంలో ముడుమాల పౌలు, శేషన్న అధ్వర్యంలో బాబు ష్యూరిటీ, సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. రంగన్న, సోమన్న, వెంకటేశ్వరమ్మ, రాములమ్మ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయండి

ఓర్వకల్లు, ఏప్రిల్ 14: మండలంలో ఈనెల 15 నుంచి మే 8వ తేదీ వరకు పాణ్యం టీడీపీ అభ్యర్థి గౌరు చరిత చేపట్టే ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయాలని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, మండల కన్వీనర్ గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, రామకోటేశ్వరరావు, చిన్న, అల్లాబాబు, వెంకటరమణ, మహేష్ పాల్గొన్నారు.

వైసీపీ ఎన్నికల ప్రచారంలో హోంగార్డు

కర్నూలు, ఏప్రిల్ 14: ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఓ హోంగార్డు వైసీపీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం చర్చనీయాంశమైంది. నగరంలో మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీస్ ఎలక్షన్స్ సెల్ విభాగానికి చెందిన హబీబ్ అనే హోంగార్డు ఎస్వీ మోహన్ రెడ్డి వెంట ప్రచారంలో పాల్గొన్నారు. ఎస్వీ మోహన్ రెడ్డి వెంట తిరుగుతున్న ఫొటోను సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఈ ఫొటో కాస్త వైరల్‌గా మారింది. ఎన్నికల కోడ్ నిబంధనల మేరకు ఏ ప్రభుత్వ ఉద్యోగి కూడా ఎన్నికల ప్రచారంలో పాల్గొనకూడదు.



వైసీపీ ఎన్నికల ప్రచారంలో హోంగార్డు హబీబ్ (వృత్తంలో)

కల్లూరులో వైసీపీకి షాక్

గౌరు వెంకటరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిక



టీడీపీలో చేరిన యువకులతో గౌరు వెంకటరెడ్డి

కల్లూరు, ఏప్రిల్ 14: పాణ్యం నియోజకవర్గంలో వైసీపీకి షాక్ తగిలింది. కల్లూరు అర్బన్ 34వ వార్డుతో యువత టీడీపీలో చేరారు. ఆదివారం 34వ వార్డుకు చెందిన 50 కుటుంబాలు నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నచ్చక టీడీపీలో చేరినట్లు వారు తెలిపారు. టీడీపీలో చేరిన వారిలో మణి, సాయిభువన్, ఉపేంద్ర, మహేష్, కిషోర్, తేజ, శేఖర్, రాకేష్, వేణు, సోయబ్, ఉమేష్, పవన్, శాలిబీ, శాకీర్ ఉన్నారు. కార్యక్రమంలో కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తంరెడ్డి, టీడీపీ యువ నాయకుడు గౌరు జనార్ధన్‌రెడ్డి, సుదర్శన్‌చౌదరి పాల్గొన్నారు.

● సైకో జగన్‌ను సాగనంపుదాం: మల్లెల రాజశేఖర్

రాష్ట్రంలో విధ్వంస పాలన సాగిస్తున్న సైకో జగన్‌ను సాగనంపుదామని నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ అన్నారు. ఆదివారం కల్లూరు మండలం చిన్నటేకూరులో చేపట్టిన జయహో బీసీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీసీల సాధికారత టీడీపీతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున, టీడీపీ మండల అధ్యక్షుడు డి.రామాంజనేయులు, ఎన్వీ రామకృష్ణ, ఉలిందకొండ టీడీపీ నాయకుడు ఈవీ. రమణ, మహానంది, క్యాతూరు మధు, పీజీ.వెంకటేష్, వినోద్, రాంబాబు, గంగాధర్ గౌడ్, ధనుంజయ, అంజనేయులు, హుస్సేన్, జనసేన సలాం, బీచుపల్లి పాల్గొన్నారు.

ఆదోని

ఆదోని ● పత్తికొండ ● ఆలూరు ● ఎమ్మిగనూరు ● మంత్రాలయం

మీ భవిష్యత్తు.. నా బాధ్యత

● వైకుంఠం ప్రసాద్, జ్యోతి దంపతులకు చంద్రబాబు హామీ

ఆలూరు, ఏప్రిల్ 14: మీ భవిష్యత్తుకు నాది గ్యారంటీ అని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చినట్లు ఆలూరు టీడీపీ మాజీ ఇన్‌చార్జి వైకుంఠం శివ ప్రసాద్, జ్యోతి దంపతులు తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లో చంద్రబాబు నివాసంలో వారు ఆయనను కలిశారు. పార్టీకి చేసిన సేవలకు గుర్తింపు ఇస్తామన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రాధాన్యత కల్పిస్తామన్నారు



టీడీపీ అధినేత చంద్రబాబుతో వైకుంఠం శివప్రసాద్, జ్యోతి దంపతులు

నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి వీరభద్ర గౌడ్‌తో సమన్వయం చేసుకొని ఆయన గెలుపు కోసం పని చేయాలని చంద్రబాబు సూచించినట్లు తెలిపారు. వీరి వెంట అరికెర సర్పంచు నాగరాజు, టీడీపీ నాయకులు ప్రకాష్, ప్రవీణ్, సీనప్ప, గోవింద్, రామాంజినేయులు ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రం ప్రారంభిస్తున్న బీఎస్ఎన్ఎల్ అధికారులు

ఆదోని టౌన్, ఏప్రిల్ 14: స్థానిక బీఎస్ఎన్ఎల్ కార్యాలయ ఆవరణలో ఆదివారం సబ్ డివిజనల్ ఆఫీసర్ టీ సంజీవ్ కుమార్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు అధికంగా ఉండటంతో, నిత్యం అనేక పనులపై బీఎస్ఎన్ఎల్ కార్యాలయంకు వచ్చే వినియోగదారుల సౌకర్యార్థం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో బీఎస్ఎన్ఎల్ జేటీవోలు గోపీనాథ్, హరినాథ్, ఎస్‌టీఆర్ సుదర్శన రావు, శ్రీనివాసులు, గురుమూర్తి, విజయకుమార్, కృష్ణ, మస్తాన్ వలి, మంజుల, శివ, లింగారెడ్డి, అశోక్ పాల్గొన్నారు

తవ్వారు.. వదిలేశారు..



తవ్వి వదిలేసిన దృశ్యం

మద్దికెర, ఏప్రిల్ 14: మూడు నెలల కిందట స్థానిక బొజ్జనాయునిపేట గ్రామం దారిలో వైసీపీ నాయకులు జల్‌జీవన్ మిషన్ కింద నీటి ట్యాంకు నిర్మాణం చేపడతామని పునాదులు తవ్వి, కంకర ఇసుక తోలి అలాగే వదిలేశారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎంతో ఆర్భాటంగా తవ్విన వీరు ఎందుకు ట్యాంకు నిర్మాణం చేపట్టడం లేదోనని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతం గుండా కొత్తపల్లి, కొంగనపల్లి, బిఎంపేట గ్రామాలకు, గుత్తికి వెళ్తుంటారు. రోడ్డుకు అడ్డంగా కంకర ఇసుక వేయడం వల్ల ద్విచక్రవాహనదారులు ప్రమాదవశాత్తు కింద పడి గాయాలపాలవుతున్నారనీ అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే పనులు మొదలు పెట్టాలని, లేకుంటే ఆ ప్రాంతంలో కంకర, ఇసుక, తొలగించాలని కోరారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

మద్దికెర, ఏప్రిల్ 14: ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని సీనియర్ టీడీపీ నాయకులు లాయర్ రామాంజనేయులు, జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు రాఘవేంద్ర అన్నారు. ఆదివారం మద్దికెర గ్రామంలో అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గోపి బ్లడ్ బ్యాంకు లెజెండ్ బ్లడ్ ఆర్గనైజర్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సీ కాలనీలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మొత్తం 35 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఇతరులకు ప్రాణాలు పోసినవారం అవుతామన్నారు. అపోహలు వీడనాడి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చు అన్నారు. ప్రతి మూడు నెలలకొకసారి రక్తదానం చేయవచ్చని తెలిపారు. రక్తదానం చేయడం వల్ల మనకు మరింత ఆరోగ్యం కలుగుతుందన్నారు. కొంత మంది రక్తం ఇవ్వడం వల్ల ఏదైనా అవుతుందనే భ్రమలో ఉంటారనీ, అలా ఉండదన్నారు. రక్తం దానం చేయడం వల్ల ఇతరులకు ప్రాణాలు పోసిన వారమవుతామని, అందువల్ల ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ వాసులు గద్దల శాంతిరాజు, ఆనంద్, చంద్ర, హరి బొజ్జయ్య, తదితరులు ఉన్నారు.

బాబుతోనే రాష్ట్ర అభివృద్ధి



రోళ్లపాడు తండాలో మేనిఫెస్టోను వివరిస్తున్న తుగ్గలి నాగేంద్ర

తుగ్గలి, ఏప్రిల్ 14: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే.. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, జడ్పీ మాజీ చైర్మన్ బత్తిన వెంకట్రాముడు, మనోహర్ చౌదరి, వెంకటస్వామి అన్నారు. ఆదివారం మండలంలోని వైజీ తండా, రోళ్లపాడు తండా, రోళ్లపాడు, కడమకుంట్ల గ్రామాల్లో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. అలాగే ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం చేసిందేమీ లేదని, గిరిజనులను నట్టేట ముంచిందన్నారు. అలాగే సమస్యలను ప్రశ్నించే వారిపై కేసులు తప్ప ఏమీ అభివృద్ధి చేయలేదన్నారు. సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు తిరుపాల్ నాయుడు, సురేష్ చౌదరి, వెంకట్రాముడు చౌదరి, మాజీ సర్పంచ్ ఫక్కీరప్ప, తులసి నాయక్, కౌశిక్ కుమార్, చంద్రశేఖర్ యాదవ్, వెంకటేశ్ నాయక్, గోవిందు నాయక్, నాయుడు నాయక్, సుధకార్, తదితరులు పాల్గొన్నారు.

రేపు కోసిగిలో బాలకృష్ణ పర్యటన

కోసిగి, ఏప్రిల్ 14: తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఈ నెల 16న సాయంత్రం 6 గంటలకు కోసిగిలో పర్యటించనున్నట్లు కర్నూలు పార్లమెంటు టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ బీటీ నాయుడు, మంత్రాలయం టీడీపీ కూటమి అసెంబ్లీ అభ్యర్థి ఎన్.రాఘవేంద్రరెడ్డి, రామకృష్ణారెడ్డి తెలిపారు. స్వర్ణాంధ్ర సహకార యాత్ర కార్యక్రమంలో భాగంగా 16న సాయంత్రం 4 గంటలకు ఎమ్మిగనూరు సభ అనంతరం కోసిగి మండల కేంద్రంలో సాయంత్రం 6 గంటలకు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి తరుపున ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని తెలిపారు. బాలకృష్ణ పర్యటనను కౌతాళం, కోసిగి, పెద్దకడుబూరు, మంత్రాలయం మండలాల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, ఎన్టీఆర్, బాలకృష్ణ అభిమానులు విజయవంతం చేయాలని రాఘవేంద్రరెడ్డి కోరారు.

ఘనంగా అంబేడ్కర్ జయంతి



1 ఆదోనిలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎన్డీఏ కూటమి అభ్యర్థి పార్థసారథి
2,3 ఆలూరులో నివాళి అర్పిస్తున్న టీడీపీ అభ్యర్థి వీరభద్రగౌడ్, ఎమార్పీఎస్ నాయకులు
4 ఎమ్మిగనూరులో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న టీడీపీ అభ్యర్థి జయనాగేశ్వరరెడ్డి
5,6,7 పెద్దనేలటూరు, దేవనకొండ, ఆస్పరిలో నివాళి అర్పిస్తున్న నాయకులు

రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు ఆయన సేవలను స్మరించుకొని అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన అతి కొద్దిమందిలో అంబేడ్కర్ ఒకరని, ఐక్యరాజ్యసమితితో పాటు 132 దేశాల్లో అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను జరుపుకుంటున్నారని నేతలు ఆయన కీర్తిని చాటారు.

\- ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్

ఎమ్మిగనూరు , ఏప్రిల్ 14: పట్టణంతోపాటు మండల కేంద్రాల్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 133వ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమప్ప మెమోరియల్ హాల్‌లో సభను నిర్వహించి నాయకులు దేవసహాయం, ఆల్‌ఫ్రెడ్‌రాజు, ఆదెన్న, ఆనంద్‌చైతన్య మాట్లాడారు. సీపీఐ కార్యాలయంలో సీపీఐ నాయకులు పంపన్నగౌడు, రంగన్నతో పాటు నాయకులు అంబేడ్కర్‌కు నివాళి అర్పించారు.

ఆదోని : మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు స్వగృహం నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీగా చేరుకుని పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఆదోని టౌన్ : కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బోయ నీలకంఠప్ప ఆధ్వర్యంలో శ్రీనివాస సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దిలీప్ దోక, పట్టణ అధ్యక్షుడు సాయినాథ్, ఉమ్మి యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

● **ఎన్డీఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో :** ఎన్డీఏ కూటమి ఆదోని అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ పార్థసారథితో పాటు టీడీపీ నాయకులు ఏసీ శ్రీకాంత్ రెడ్డి, గుడిసె కృష్ణమ్మ, జనసేన అధ్యక్షుడు మల్లప్ప అంబేడ్కర్ విగ్రహాని పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

మంత్రాలయం : నియోజకవర్గ కేంద్రంలో టీడీపీ ఇన్‌చార్జి తిక్కారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్, ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, గురెడ్డి భీమిరెడ్డి, విశ్వనాథరెడ్డి, సర్పంచు తెల్లబండ్ల భీమయ్య. వి.తిమ్మాపురంలో టీడీపీ సీనియర్ నాయకులు రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మంత్రాలయం, మాధవరం, వగరూరు, వి.తిమ్మాపురం గ్రామాల్లో డీజేలతో జయంతి ఉత్సవాలను హోరెత్తించారు. వీ.తిమ్మాపురంలో రక్తదానశిబిరం ఏర్పాటు చేశారు. ఏపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెల ఆల్‌ఫ్రెడ్ రాజు, చిక్కిం జానయ్య, రామతీర్థం అమ్రేష్, హనుమన్న, యేబు, మంత్రాలయం, మాధవరం సీఎస్ఐ చర్చి యూత్ సంబరాలు చేసుకున్నారు.

ఆలూరు : నియోజకవర్గంతోపాటు పలు గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆలూరులో టీడీపీ అభ్యర్థి వీరభద్ర గౌడ్, సర్పంచ్ అరుణదేవి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి బెంగళూర్ కిషోర్, ఎస్సీ సెల్ నాయకులు నరసప్ప అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఎంఆర్‌పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గాదిలింగ, రామయలసీమ జిల్లాల అధ్యక్షుడు చిప్పగిరి లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేశారు.



పత్తికొండ, కౌతాళంలో నాయకుల నివాళి, తిమ్మాపురంలో రక్తదానం చేస్తున్న నాయకులు, మంత్రాలయంలో నివాళి అర్పిస్తున్న తిక్కారెడ్డి, శ్రీనివాసరెడ్డి, పత్తికొండలో సీపీఐ నాయకులు

జగన్‌ను నమ్మొద్దు : బీవీ



బీవీ సమక్షంలో టీడీపీలో చేరిన చిన్నమరివీడు వైసీపీ నాయకులు, గుడికల్‌లో మాట్లాడుతున్న బీవీ, చిత్రంలో బస్తిపాటి నాగరాజు

ఎమ్మిగనూరు రూరల్ , ఏప్రిల్ 14: నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని నమ్మించి నిలువునా ముంచిన జగన్‌ను మరోసారి నమ్మి మోసపోవద్దని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ అభ్యర్థి బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. ఆదివారం గుడికల్లు గ్రామంలో జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ సంజీవకుమార్, టీడీపీ ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి మాట్లాడారు. అధికారంలోకి వస్తే పేద, బడుగు, బలహీన వర్గాలు, నిరుద్యోగులు, రైతులు, యువతకు ఉపాధితో పాటు అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తానని చెప్పి జగన్ అందరి నెత్తిన చేయిపెట్టి మోసం చేశారని విమర్శించారు. అమ్మఒడి ఇస్తానంటూ నమ్మించి డబ్బులు కొట్టేశారని ఆరోపించారు. వైసీపీ నాయకులు డబ్బుతో ఓట్లను కొనాలని చూస్తున్నారని ప్రజలు నమ్మి మరోసారి మోసపోవద్దని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దేవదాసు, అయ్యన్న, ఆంజనేయులు, కౌలుట్ల, సురేష్‌చౌదరి, కె.టి వెంకటేశ్వర్లు, నరసన్న, ఈశ్వర్, భీమేష్, జగదీష్, రంగన్న పాల్గొన్నారు.

చిన్నమరివీడు వైసీపీ నాయకులు టీడీపీలో చేరిక

ఎమ్మిగనూరు: గోనెగండ్ల మండలంలోని చిన్నమరివీడు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే, టీడీపీ అభ్యర్థి బీవీ జయనాగేశ్వరరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరాయి. వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. బీవీ మాట్లాడుతూ ఎన్నికల్లో టీడీపీ గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలని కోరారు. నాయకులు ఎర్రబాడు శీను, రమేష్ నాయుడులు పాల్గొన్నారు.

సానుభూతి డ్రామా : కేఈ



మాట్లాడుతున్న కేఈ

పత్తికొండ, ఏప్రిల్ 14: ఎన్నికలలో సానుభూతి ఓట్ల కోసమే ముఖ్యమంత్రి జగన్ గులకరాయి డ్రామాకు తెరతీశారని పత్తికొండ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఈ శ్యాంబాబు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు చేసిన మంచి ఏమీలేదన్నారు. అనుభవరాహిత్యం, అవినీతి అక్రమాలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. రాష్ట్రానికి ఆదాయం తెచ్చేందుకు ఒక్క పరిశ్రమ తేలేదని, ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని విమర్శించారు. గత ఎన్నికల్లో ఓట్లకోసం కోడికత్తి డ్రామాతో ప్రజలను మోసం చేసినట్లు ఈఎన్నికల్లోనూ గులకరాయి డ్రామా మొదలు పెట్టారని ఎద్దేవా చేశారు. ఇలాంటి డ్రామాలకు ప్రజలు మోసపోయే పరిస్థితుల్లో లేవని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని రాబోయే ఎన్నికలలో ఓటుతో బుద్ధి చెప్పడం ఖాయమని పేర్కొన్నారు.

చంద్రబాబుతోనే బీసీల గుర్తింపు

మద్దికెర : బీసీలకు గుర్తింపు తెచ్చిన ఘనత టీడీపీ అధినేత చంద్రబాబుకే దక్కుతుందని టీడీపీ నాయకులు సత్రం రామకృష్ణుడు, మాజీ జడ్పీటీసీలు పి.పురుషోత్తం చౌదరి, జమేదార్ రాజన్న యాదవ్, మాజీ ఎంపీపీ పద్మావతి అన్నారు. ఆదివారం ఎం.అగ్రహారం గ్రామంలో మండల కన్వీనర్ శివప్రసాద్ ఆధ్వర్యంలో జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ పెద్ద వీరన్న, టీడీపీ నాయకులు శివశంకర్, ఆవుల పెద్దన్న, రాజేశ్వరి చౌదరి, ఇమామ్ సాహెబ్; హుసేన్‌పీరా, ఆనంద్ కుమార్, ఐ.రాముడు, జానకీ చౌదరి, పెరవలి రామాంజులు ఉన్నారు.

టీడీపీతోనే పేదల అభ్యున్నతి

పత్తికొండ : టీడీపీతోనే పేదల అభ్యున్నతి సాధ్యమని టీడీపీ నాయకులు రామానాయుడు, సోమ్లానాయక్, కడవల సుధాకర్ అన్నారు. జేఎం తండాలో ఆదివారం వారు ఇంటింటికి తిరిగి బాబుష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ, టీడీపీ మినీ మ్యానిఫెస్టో అంశాలపై ప్రజలకు వివరించారు.

ఆలూరు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తా

● మండంలో వీరభద్రగౌడ్ విస్తృత పర్యటన



సచివాలయం కన్వీనర్ బొగ్గుల ఈరన్నను పార్టీలోకి ఆహ్వానిస్తున్న వీరభద్రగౌడ్, నిట్రవట్టిలో ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

హాలహర్వి, ఏప్రిల్ 14: ఆలూరులో ఒక్కసారి తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తానని టీడీపీ అభ్యర్థి వీరభద్రగౌడ్ అన్నారు. ఆదివారం విరుపాపురం, బిలేహల్, నిట్రవట్టి, హాలహర్వి, మచ్చనూరు గ్రామాల్లో బాబుష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా విస్తృతంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పల్లెలో జనం వైసీపీ ప్రభుత్వానికి శాపనార్థాలు పెడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్, జెడ్‌పీటీసీ లింగప్ప, యువనేత ప్రహల్లాదరెడ్డి, హాలహర్వి సర్పంచ్ మల్లికార్జున, నరసప్ప, కిషోర్, శ్రీధర్ మారుతి పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు

నిట్రవట్టి విరుపాపురం గ్రామాల్లో వైసీపీకి చెందిన కుటుంబాలు వీరభద్రగౌడ్ సమక్షంలో టీడీపీలో చేరారు. రాష్ట్ర అభివృద్ధి కోసం తాము చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేయాలన్న సంకల్పంతో టీడీపీలోకి చేరామని గుండన్న, బసవరాజు, తమన్న అన్నారు.

వైసీపీ సచివాలయ కన్వీనర్‌తో పాటు 60 మంది టీడీపీలో చేరిక

ఆలూరు: ఆలూరు మండల వైసీపీ సచివాలయ కన్వీనర్ అరికేర బొగ్గుల ఈరన్నతో పాటు 60 మంది వైసీపీ కార్యకర్తలు టీడీపీలోకి చేరారు. పార్టీ కార్యాలయంలో వారికి వీరభద్ర గౌడ్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

అధైర్యపడొద్దు.. గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా

● టీడీపీ కార్యకర్తలకు రాఘవేంద్రరెడ్డి భరోసా



పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం, వగరూరులో మాట్లాడుతున్న రాఘవేంద్రరెడ్డి

మంత్రాలయం, ఏప్రిల్ 14: నియోజకవర్గంలో టీడీపీ కార్యకర్తలు, నాయకులు భయపడవద్దని ధైర్యంగా ఎన్నికల్లో టీడీపీ విజయానికి కృషి చేయాలని, అలాంటి వారిని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి సూగూరు, వగరూరు గ్రామాల్లో జనసేన నియోకవర్గ ఇన్‌చార్జి, ఐక్య వాల్మీకి పోరాట కమిటి రాష్ట్ర అధ్యక్షుడు, బీసీ సంక్షేమ సంఘం రాయలసీమ కన్వీనర్ బి.లక్ష్మన్న, బీజేపీ నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ వైసీపీపై ప్రజా వ్యతిరేకత వ్యక్తమవుతోందని, బీజేపీ, జనసేన, టీడీపీ కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తే గెలుపు మనదేనని స్పష్టం చేశారు. టీడీపీ విజయం కోసం శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పవన్ కుమార్ రెడ్డి, విష్ణు, రామక్రిష్ణారెడ్డి, దీపక్‌తేజ, రాకేష్ రెడ్డి తదితర కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రచ్చుమర్రి గ్రామానికి చెందిన నాయకులు..

మంత్రాలయం: మంత్రాలయం మండలంలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు.. కోసిగి మండలంలోని నేలకోసిగి గ్రామానికి చెందిన కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. రచ్చుమర్రి, కోసిగి మండలంలోని నేలకోసిగి గ్రామంలో ఐరెంగల్ నర్సన్న, హనుమప్ప ఆధ్వర్యంలో పలు కుటుంబాలు టీడీపీలో చేరారు. వీరికి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి సోదరుడు రఘునాథరెడ్డి, రామక్రిష్ణారెడ్డి పార్టీ కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాకేష్ రెడ్డి, శ్రీనివాసులు, రాజారెడ్డి, దీపక్ తేజ, పంపాపతి, హనుమేష్, నాగలింగ, దేవరాజు, తిమ్మప్ప, నరసింహులు, తిక్కస్వామి, వీరేష్ పెద్ద సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలు వైసీపీని నమ్మే స్థితిలో లేరు

మంత్రాలయం: వైసీపీ ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి.. ప్రజలకు మరోసారి మాయమాటలు చెప్పినా నమ్మే స్థితిలో లేరని.. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని టీడీపీ మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి సోదరుడు రఘునాథరెడ్డి, తనయుడు రాకేష్ రెడ్డి, అల్లుడు దీపక్‌తేజ అన్నారు. మండలంలోని వి.తిమ్మాపురంలో వగరూరు సీనియర్ టీడీపీ నాయకులు పవన్ కుమార్ రెడ్డి, కేశన్న ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

వైసీపీ నుంచి టీడీపీలో చేరిన నేల కోసిగి గ్రామస్థులు

కోసిగి : నేలకోసిగి గ్రామానికి చెందిన వైసీపీకి చెందిన కుటుంబాలు టీడీపీ యువ నాయకులు ఎన్.రఘునాథరెడ్డి, రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ కండువాలు వేసుకున్నారు. నేలకోసిగికి చెందిన ఐరెంగల్ నర్సన్న, హనుమప్ప ఆధ్వర్యంలో దుబ్బారి వీరేష్, కృష్ణ, బాలయ్య, వీరేష్, గోవిందు, పరమేష్, ఆంజనేయ, నరసప్ప, లక్ష్మన్న, వీరలింగ, హనుమంతు, రాజు, నగేష్, చిన్న నర్సప్పలు టీడీపీలో చేరారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలనాగిరెడ్డి ఎలాంటి అభివృద్ధి చేయలేదని, వైసీపీ తీరు నచ్చక టీడీపీలో చేరామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

బంగారు నాణేలతో మూలరాములకు అభిషేకం

మంత్రాలయం, ఏప్రిల్ 14 : రాఘవేంద్ర స్వామి మఠంలో పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు మూలరాములకు బంగారు నాణేలతో అభిషేకం చేశారు. ఆదివారం చైత్ర షష్ఠి శుభ దినాన్ని పురస్కరించుకొని మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థుల ఆధ్వర్యంలో రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి ప్రత్యేక పూజలు చేశారు. పీఠాధిపతి పూర్ణ బోధ పూజ మందిరంలో మూలరాములకు బంగారు నాణేలతో అభిషేకం చేసి హారతులు ఇచ్చారు. ఇది భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల మధ్య వివిధ రథాలపై ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలను అధిష్ఠించి ఆలయ ప్రాంగణం చుట్టూ వైభవంగా ఊరేగించారు. రథం ముందుకు సాగుతుండగా జయహో.. గురు రాఘవేంద్ర... విజహో.... తుంగాతీరా... నివాసా... గోవిందా...గోవిందా... అంటూ భక్తులు పెద్ద ఎత్తున జయధ్వనులు పలుకుతూ ఊరేగుతున్న దృశ్యం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఉత్సవమూర్తికి ఊంజలసేవ నిర్వహించి హారతులిచ్చారు. ఆదివారం సెలవు దినం కావడంతో వివిధ రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున తరలి వచ్చిన భక్తులతో సందడిగా మారింది. శ్రీమఠం ప్రాంగాణం, మధ్వమార్గ్ కారిడార్, ప్రధాన రహదారులు, అన్నపూర్ణ భోజనశాల భక్తులతో కిక్కిర్సింది. పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు భక్తులకు శేష వస్త్రం, ఫల, పుష్పమంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వాదించారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

దేవనకొండ ,ఏఫ్రిల్ 14 : దేవనకొండలోని మాలవీధిలో రామాంజీనమ్మ అనే పేద వృద్ధురాలు మృతిచెందడంతో టీడీపీ నాయకులు అంత్యక్రీయలకు రూ.5 వేల ఆర్థిక సహాయం చేశారు. పేదలను ఆదుకునేందుకు టీడీపీ ఎల్లవేళలా ముందుంటుందని మండల నాయకులు బడిగింజల రంగన్న అన్నారు. రాజాసాహెబ్, రెహమాన్ ,బెల్దార్ సుభాన్ ఉన్నారు.

స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట భద్రత : డీఎస్పీ

మంత్రాలయం, ఏప్రిల్ 14: మంత్రాలయం నియోజకవర్గం సంబంధించిన ఈవీఎంల స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని ఎమ్మిగనూరు డీఎస్పీ సీతారామయ్య అన్నారు. ఆదివారం మంత్రాలయం పరిమళ పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.

వైసీపీ ప్రభుత్వం మైనార్టీలకు చేసిందేమీ లేదు

● ఎన్డీఏ కూటమి ఉమ్మడి అభ్యర్థి పార్థసారథి



షాదీఖానాను పరిశీలిస్తున్న ఎన్డీఏ కూటమి నాయకులు

ఆదోని టౌన్, ఏప్రిల్ 14: పూర్తిగా వెనుకబడిన ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం వైసీపీ ప్రభుత్వం ఒరగబెట్టింది ఏమీ లేదని, వారిని ఓటు బ్యాంకుగా ఉపయోగించుకోవడం తప్ప వారికి అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని ఎన్డీఏ కూటమి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ పార్థసారథి విమర్శించారు. ఆదివారం పట్టణంలోని మహమ్మద్ అలీ పార్కులో అసంపూర్తిగా ఆగిపోయిన మైనార్టీలకు సంబంధించిన షాదీఖానా నిర్మాణాన్ని జనసేన అధ్యక్షులు మల్లప్ప, టీడీపీ మాజీ ఇన్‌చార్జి గుడిసె కృష్ణమ్మ, శ్రీకాంత్ రెడ్డిలతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇక్కడ మూడు దఫాలుగా ఎమ్మెల్యేగా ఉంటున్న సాయిప్రసాద్ రెడ్డి షాదీఖానా పూర్తి చేయడంపై శ్రద్ధ చూపలేదని స్పష్టంగా తెలుస్తోందన్నారు. తాము అధికారంలో వచ్చిన ఎడాదిలోగా షాదీఖానా నిర్మాణం పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు.

ఇది హైడ్రామాలో భాగమే

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారానిక ప్రజలలో స్పందన కనిపించని కారణంతో తన పై దాడి జరిగినట్లు మళ్లీ డ్రామాకు తెరలేపారని ఎన్డీఏ కూటమి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ పార్థసారథి, టీడీపీ మాజీ ఇన్‌చార్జి గుడిసె కృష్ణమ్మ, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ దేవేంద్రప్ప, జనసేన ఇన్‌చార్జి మల్లప్ప అన్నారు. ఆదివారం సాయంత్రం వారు విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి పర్యటన జరుగుతున్న సమయంలో కరెంట్ తీసేయడం, ముందుగా వేసుకున్న పథకంలో భాగం కాదా అని ప్రశ్నించారు. ఏదో ఒక డ్రామాకు తెరలేపి అధికారంలోకి రావడం ముఖ్యమంత్రికి పరిపాటిగా మారిందని విమర్శించారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

ఎమ్మిగనూరు రూరల్ , ఏప్రిల్ 14: ఎమ్మిగనూరు అగ్నిమాపక కేంద్రంలో ఆదివారం అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించారు. పట్టణ సీఐ మధుసుదన్‌రావు, అగ్నిమాపక అధికారి రామాంజనేయుల ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ప్రజలంతా అగ్నిమాపక సిబ్బంది చెప్పిన సూచనలు పాటించి వారి విలువైన ఆస్తులు, ప్రాణాలను కాపాడుకోవాలన్నారు. ఈనెల 14 నుంచి ఏప్రిల్ 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ డీలర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అశోకానంద రెడ్డి

ఆదోని (అగ్రికల్చర్), ఏప్రిల్ 14: ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆదోని పట్టణానికి చెందిన ఎన్ అశోకానంద రెడ్డిని ఎన్నుకున్నారు. ఆదివారం గుంటూరులో రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా నాగిరెడ్డితో పాటు ప్రధాన కార్యదర్శిగా అశోక్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.